TGTEL/25/A0827

# ప్రజా దివాస్

తెలుగు దినపత్రిక

prajadivvs57@gmail.com

విలేఖరులు కావలెను

అసలైన అక్షర జ్ఞానాన్ని తెలియజేస్తూ ... విలువలతో కూడిన జీవన శైలిలో ప్రేరణ కలిగించే విషయాలపై అవగాహన కలిగిస్తూ ... ప్రజల సాధకబాధకాల్లో మమేకమై పరిష్కార మార్గాలపై ప్రేరణ కలిగించాలి అనుకుంటున్నారా.. ? బాధ్యతయుతమైన జర్నలిజంలో రాణించాలనుకుంటున్నారా ... ? అయితే రండి ... అక్షరాన్ని అనుకున్న విధంగా రాద్దాం..

సెల్ : 9000281049

నియోజకవర్గ ఇంచార్జ్‌లు, జిల్లా స్టాఫర్‌లు మండల రిపోర్టర్‌లు కావలెను...

సంపుటి : 3 సంచిక : 272 | శుక్రవారం 25-09-2026 | ఎడిటర్: ఎస్ ఎన్ మౌనిక | పేజీలు : 8 వెల 3 /-

## సీఈసీ రాజినామా చేయకుంటే 'జంతర్ మంతర్ 2.0'! - సీజేపీ



2లో ▸

## జ్ఞానేశ్ కుమార్‌పై అభిశంసనకు విపక్షాలు సిద్ధం!




2లో ▸

## శబరిమలలో బంగారు కిరీటం మాయమైందా..? వార్తల్లో నిజమెంత..!



2లో ▸

### కాకినాడ జిల్లాలో భారీవర్షాలపై

# పవన్ సమీక్ష



కాకినాడ జిల్లాలో భారీవర్షాలపై కలెక్టర్‌తో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సమీక్ష నిర్వహించారు.

2లో ▸




హైదరాబాద్: రాష్ట్రంలో పలుచోట్ల ఈ నెల 24, 25, 26 తేదీల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని వాతావరణశాఖ ఎరుపు రంగు హెచ్చరికలు జారీ చేసింది.

2లో ▸






# సంపాదకీయం

## కొత్త రాజ్యాంగం ఎలా ఉండాలి?

మానవ నాగరికతల గమనం అనూహ్య వేగంతో, ఆశ్చర్యకరమైన, అదే సమయంలో భయ విహ్వాలమైన మార్పులతో సాగుతోంది. ఈ చారిత్రక దశ (21వ శతాబ్ది)లో ప్రజాస్వామ్య వ్యవస్థలకు మార్గదర్శకత్వం వహించే ఒక సరికొత్త రాజ్యాంగం ఎలా ఉండాలి? ప్రపంచ అతిపెద్ద ప్రజాస్వామ్య వ్యవస్థగా ఉన్న భారతదేశ పౌరులమైన మనకు ఆ ప్రశ్న ఒక విధమైన ఆందోళన, భయాన్ని కలిగిస్తుంది. ఎందుకంటే, భారత రాజ్యాంగ మౌలిక స్వరూపాన్ని దెబ్బతీసే ప్రమాదం పొంచి ఉన్నందున. ట్రంప్ అమెరికాలో ప్రజాస్వామ్యం ఎదుర్కొంటున్న సంక్షోభం, యూరప్‌లో కరుడుగట్టిన మితవాదశక్తులకు క్రమేణా పెరుగుతున్న రాజకీయ ప్రాబల్యాన్ని గమనిస్తే ప్రజాస్వామ్యానికి దాపురిల్లుతోన్న దయనీయ స్థితి అవగతమవుతుంది. ఈ పరిణామాల దృష్ట్యా '21వ శతాబ్దానికి కొత్త రాజ్యాంగం ఎలా ఉండాలి? అన్న ప్రశ్న ప్రపంచవ్యాప్తంగా ఎంత అత్యవసరమైనదో మనం అర్థం చేసుకోవచ్చు. రాజ్యాంగాన్ని ఒక నామవాచకంగా మాత్రమే కాకుండా ఒక క్రియగా చూడాలి. ఒక ప్రజాస్వామిక వ్యవస్థను స్థాపించడం, నిర్మించడం అనే కోణంలో ఆలోచించాల్సిన అవసరమున్నది. అలా ఆలోచిస్తే కొత్త రాజ్యాంగం అనే భావన ప్రజాస్వామ్య భవిష్యత్తును వినూత్నంగా ఊహించేందుకు అవకాశం కల్పిస్తుంది.

సదరు ప్రపంచ ప్రశ్నకు సమాధానమివ్వగల విశిష్టత భారత ప్రజాస్వామ్యానికి ఉందని నిశ్చితంగా చెప్పవచ్చు. నిజమే, మన ప్రజాస్వామ్యం ఇప్పుడు సవ్యంగా లేదు. నిక్కచ్చిగా చెప్పాలంటే ప్రజాస్వామ్య పతనానికి ఒక ఉదాహరణగా ఉంది. అయితే ప్రజాస్వామ్య పునరుజ్జీవానికి, ప్రభావదాయక వికాసానికి దోహదం చేసే కొత్త ఆలోచనలను అది అందించగలదని కూడా మనం నమ్మకంగా చెప్పగలం. పురానవ భారతీయ భావన స్వరాజ్‌నే తీసుకోండి. ప్రజాస్వామ్య ఆదర్శాన్ని సమున్నతపరిచే భావన అది, సందేహం లేదు. ప్రజాస్వామ్యం అంటే ఏమిటి అన్న ప్రశ్నను సాధారణంగా వివేచించినప్పుడు ప్రజల స్వయం పాలన, పాలకులతో ప్రజలకు ఉండే సంబంధాల తీరుతెన్నులు ప్రధానంగా ఆలోచనకు వస్తాయి. తమ పాలకులను ఎన్నుకునేందుకు, ఎన్నుకున్న తరువాత వారు బాధ్యతాయుతంగా వ్యవహరించేలా జాగ్రత్త వహించేందుకు పౌరులకు సమాన హక్కు ఉండాలన్నది ప్రజాస్వామ్య భావన. అయితే పౌరుల మధ్య సంబంధాలు ఎలా ఉండాలనే విషయమై మనం పెద్దగా శ్రద్ధ చూపం. ఇదిగో ఇక్కడే స్వరాజ్ భావనకు గాంధీజీ ఒక భిన్నమైన, మౌలిక అర్థాన్ని సమకూర్చారు. స్వరాజ్ అంటే కేవలం స్వయం పాలన మాత్రమే కాదని, అది మనల్ని మనం నియంత్రించుకోవడమని ఆయన స్పష్టం చేశారు. ప్రతి పౌరుడూ తన తోటి పౌరులతో నైతిక విలువల స్ఫూర్తితో సంబంధాలు నెరపడమే స్వరాజ్ అని గాంధీజీ అన్నారు. ఇటువంటి స్వరాజ్యమే ప్రజాస్వామ్య సమస్యలకు పరిష్కారాలను సమకూర్చగలదు. ఈ వినూత్న స్వరాజ్ భావన ప్రకారం ఒక ప్రజాస్వామిక సమాజం ఉమ్మడి ప్రమాణాలకు కట్టుబడి ఉండాలి. నిష్పాక్షిక చర్చలు, స్వయం నియంత్రణ అనేవి అటువంటి ప్రజాస్వామ్యానికి ప్రాథమిక ప్రాతిపదికలుగా ఉంటాయి. సౌభ్రాతృత్వం అనేది ప్రజాస్వామ్య పరిపుష్టికి ఒక ప్రాథమిక నిబంధన అని డాక్టర్ అంబేద్కర్ సైతం నొక్కి చెప్పడం గమనార్హం. సమాజంలో సహోదరభావం లేనప్పుడు ప్రజాస్వామ్యం ఆచరణలో విజయవంతమవదని ఆయన స్పష్టం చేశారు.

ప్రజాస్వామ్యం అంటే కేవలం మంచి వ్యవస్థలు ఉండడం మాత్రమే కాదు, ప్రజాస్వామిక పద్ధతుల బలమైన ఆచరణ కూడా. ప్రజలలో ప్రజాస్వామిక ఆకాంక్షలు సహజంగా ఉంటాయి. అయితే సమాజ సమష్టి జీవనంలో ప్రజాస్వామిక పద్ధతులను నియమబద్ధంగా పెంపొందించాల్సి ఉంటుంది. ఒక ప్రజాస్వామిక వ్యవస్థను నిర్మించడమంటే ప్రజాస్వామిక పద్ధతులను పరిపుష్టం చేయడమే. పంటల సాగు కార్యకలాపాలు ప్రజాస్వామిక పద్ధతులు, సుగుణాలను ఎలా పెంపొందిస్తాయో మానవ శాస్త్రవేత్త ముకూలికా బెనర్జీ తన పరిశోధనా గ్రంథం 'కల్టివేటింగ్ డెమొక్రసీ'లో వివరించారు. ప్రజాస్వామ్య సంస్కృతిని నిర్మించేందుకు, సుస్థిరం చేసేందుకు సమాజంలో పరస్పర సంబంధాలు సోదరభావంతో ఉండాలి. సమాజ సభ్యులందరికీ ఒక ఉమ్మడి లక్ష్యం ఉండాలి. నిత్య పరిణామశీల కాలంలో ప్రభవించే ప్రతి కొత్త తరానికీ ఆ ఉమ్మడి లక్ష్యాన్ని మళ్లీ మళ్లీ వివరించాలి. సద్వర్తనులు అయిన రాజకీయ నాయకులను రూపొందించుకోవాలి. ప్రజాస్వామ్య ప్రక్రియలలో స్వార్థ ప్రయోజనాలకు యథాలాపంగా పాల్గొనే వారికి కాకుండా ఒక సమున్నత ఆశయానికి నిబద్ధమై, దాన్ని సాధించేందుకు అంకితమయ్యే ఆదర్శవాదులకు అధిక ప్రాధాన్యమివ్వాలి.

21వ శతాబ్దిలో ప్రజాస్వామిక వ్యవస్థల రూపకల్పన విషయమై పునరాలోచనకు 20వ శతాబ్ది భారతీయ రాజకీయ ఆలోచనాపరుల భావ స్రవంతి విశేషంగా దోహదం చేయగలదు. వారందరూ పరిపూర్ణ ప్రగతిశీలురు, స్వాతంత్ర్యానంతరం భారతదేశంలో ప్రజాస్వామిక వ్యవస్థల తీరుతెన్నుల సార్థకతను సంశయించినవారే. 'ప్రజా స్వామ్య సాఫల్యతకు అంబేద్కర్ నొక్కి చెప్పిన ప్రాథమిక నిబంధనలు, మానవేంద్రనాథ్ రాయ్ ప్రతిపాదించిన పార్టీ రహిత ప్రజాస్వామ్యం, భారతదేశ రాజ్య పాలనా పద్ధతుల పునర్నిర్మాణం విషయమై జయప్రకాశ్ నారాయణ్ వాదనలు, అధికార వికేంద్రీకరణకు రామ్‌మనోహర్ లోహియా సూచించిన చౌకంభా రాజ్ (గ్రామం, జిల్లా, రాష్ట్రం, కేంద్రం అనే నాలుగు స్తంభాల రాజ్యం) మొదలైన విశిష్ట ఆలోచనలు ఏవీ వారి వారి జీవిత కాలంలో విస్తృత స్థాయిలో ఆమోదం పొందలేదు. ప్రస్తుత కాలంలోనూ ఆ భావాలను వాటి మౌలిక రూపంలో అనుసరించలేము. అయితే ఆధునిక ప్రజాస్వామ్యాలలో మనం ప్రశ్నించకుండా, సహజమైనవిగా భావించే కొన్ని ప్రాథమిక వ్యవస్థలను, విశ్వాసాలను సరికొత్తగా పునర్నిర్మించుకునేందుకు అవి తప్పక దోహదం చేస్తాయి.

ఆధునిక ప్రజాస్వామ్యాలలోని లోపాలు, లొసుగులు కొన్నిటిని నిశితంగా చూద్దాం. ఈ ప్రజాస్వామ్యాలు చాలా విస్తృతస్థాయిలో పనిచేస్తుండడంతో స్వయం పాలన అనేది అర్థవంతంగా అమలవడం అసాధ్యమవుతోంది. జాతి రాజ్యాలు, వాటిలోని పాలనా విభాగాలు సైతం అదుపు చేయలేనివిగా ఉంటున్నాయి. ప్రయోజనకరమైన స్వయం పాలనను అవి అనుమతించడం లేదు. ఒక సమస్య ఏ స్థాయిలో కనిపిస్తుందో, దానిని పరిష్కరించే శక్తి లేదా అధికారం అంతకంటే భిన్నమైన, సాధారణంగా చాలా పై స్థాయిలో ఉంటుంది. ఈ రెండిటి మధ్య పొంతన ఉండడం లేదు. ఫలితంగా ప్రజల సమస్యలు తీరకపోగా అవి మరింత సంక్లిష్టమవుతున్నాయి. ప్రజాస్వామిక పాలనా వ్యవస్థను క్రింది స్థాయి నుంచి వికేంద్రీకరించాలనే వాదన ఒకటి ఉన్నది. ఈ వికేంద్రీకరణ అనేది 'సబ్సిడియారిటీ సూత్రం' (ఒక సమస్యను పరిష్కరించడం లేదా ఒక నిర్ణయాన్ని తీసుకోవడం అనేది దానికి అత్యంత సమీపంలో ఉన్న, సమర్థంగా పరిష్కరించగల లేదా మెరుగ్గా తీసుకోగల కింది స్థాయి అంటే స్థానిక పాలనా వ్యవస్థలే పరిష్కరించడం లేదా తీసుకోవడం) ప్రకారం జరిగి తీరాలి. ప్రతి 5 లేదా 4, లేదా 2 ఏళ్లకు జరిగే ఎన్నికల కాల పరిమితి ఒకే సమయంలో ఇది చాలా తక్కువగానూ, చాలా ఎక్కువగానూ ఉంటుంది. మరింత స్పష్టంగా చెప్పాలంటే ప్రజాహిత పాలన చేస్తున్న ప్రభుత్వాలకు ఐదేళ్ల కాలం సరిపోదు. సమాజానికి జరగాల్సిన మేలు అసమగ్రంగా ఉండిపోతుంది. ఇక స్వార్థ ప్రయోజనాలకు ప్రజాకంటక పాలన చేసే ప్రభుత్వాలను అధికారం నుంచి తొలగించేందుకు ఐదేళ్ల వ్యవధి చాలా ఎక్కువ సమయం. ఆధునిక ప్రజాస్వామ్యాలలోని మరో ముఖ్యమైన లోపం ఎన్నికలలో సాధారణ మెజారిటీతో గెలిచిన రాజకీయ పక్షాలకు సర్వాధికారాలను అప్పగించడం. దీనివల్ల చాలా హాని జరుగుతుంది. నేడు పలు దేశాలలో మెజారిటేరియన్ పాలనాధోరణులు ప్రబలిపోవడానికి ప్రధాన కారణం ప్రజాస్వామ్య వ్యవస్థ దారి తప్పడం కానే కాదు. మనం ప్రజాస్వామ్యంగా పరిగణిస్తున్న వ్యవస్థ అంతర్గత రూపకల్పన నుంచే ఆ హానికర ధోరణులు ఉత్పన్నమవుతున్నాయి. ఏ పార్టీకి ఎక్కువ సీట్లు వస్తే దానికే పూర్తి అధికారాలు అప్పగించాలని మనం నిర్దేశించుకున్న ప్రజాస్వామ్య నియమమే నిరంకుశ పాలనకు దారితీస్తుందన్న సత్యాన్ని మనం గుర్తించాలి.

ప్రజాస్వామ్యానికి అవరోధమవుతున్న వ్యవస్థీకృత లోపాలు, లొసుగులను కూడా ఆధునిక భారత రాజకీయ ఆలోచనాశీలురు మన దృష్టికి తెచ్చారు. కులం, వర్గం మొదలైన సామాజిక అసమానతలు ప్రజాస్వామిక పద్ధతులను అపహాస్యం చేస్తున్నాయి. కుల వ్యవస్థ, పెట్టుబడిదారీ ఆర్థిక వ్యవస్థ, సామాజిక, ఆర్థిక అధికారాల కేంద్రీకరణను ప్రోత్సహిస్తున్నాయి. సమాన హక్కులు ఉన్న పౌరుల స్వయం పాలన భావనకు ఆ అధికారాల కేంద్రీకరణ పూర్తిగా విరుద్ధమైనది. సమాచార, ప్రసార మాధ్యమాలు కార్పొరేట్ సంస్థల నియంత్రణలో ఉండడం వల్ల ప్రజాస్వామిక ప్రజాభిప్రాయం పెంపొందడానికి తీవ్ర అవరోధాలు ఏర్పడుతున్నాయి. కార్పొరేట్ నియంత్రిత, పాలకవర్గాల అనుకూల పత్రికలు, టీవీలు మొదలైనవి అసంపూర్ణ సమాచారాన్ని, లేదా

### కాకినాడ జిల్లాలో భారీవర్షాలపై

# పవన్ సమీక్ష

మొదటిపేజీ తరువాయి

కాకినాడ జిల్లాలో భారీవర్షాలపై కలెక్టర్‌తో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సమీక్ష నిర్వహించారు. వర్షాలు పూర్తిగా తగ్గుముఖం పట్టేవరకు అప్రమత్తంగా ఉండాలన్నారు. లోతట్టు ప్రాంతాలపై నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని ఆదేశించారు. వరద ముప్పు ఉన్న ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతానికి తరలించాలన్నారు. రోడ్లపై కూలిన చెట్లు తొలగించి రాకపోకలు పునరుద్ధరించాలని సూచించారు. నీటి నిల్వలు లేకుండా డీవాటరింగ్ చేసేలా చూడాలన్నారు. తక్షణం పంటనష్టం అంచనాలు రూపొందించి నివేదిక ఇవ్వాలన్నారు. ఆస్తి నష్టం జరిగిన చోట పరిహారం అందించాలని చెప్పారు. పిఠాపురం నియోజకవర్గంలో సుద్దగడ్డ వాగు ముంపుపై పవన్ ఆరా తీశారు. ఉప్పాడ తీరంలో పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు.

# ఖైరతాబాద్ దానం నాగేందర్ అడ్డా..

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: ఎమ్మెల్యే పదవికి అనర్హత అంశంలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నట్లు దానం నాగేందర్ తెలిపారు. ప్రజాక్షేత్రంలో తనకు బలముందని చెప్పారు. అనర్హత వేటుపై హైకోర్టు ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ దానం సుప్రీంకోర్టును ఆశ్రయించిన సంగతి తెలిసిందే. ఆయన పిటిషన్‌ను అత్యున్నత న్యాయస్థానం గురువారం డిస్మిస్ చేసింది. ఈ నేపథ్యంలో దానం నాగేందర్ మీడియాతో మాట్లాడారు.

"ఎంపీగా పోటీ చేసినప్పుడే ఊహించా.. అదే జరిగింది. లీగల్‌గా పోరాడటంలో తప్పులేదు. పదో షెడ్యూల్ ప్రకారం రిలీఫ్ దొరుకుతుందని అనుకున్నా. మళ్లీ ఎన్నికల్లో పోటీ చేసుకోవచ్చని సుప్రీంకోర్టు చెప్పింది. నేను ప్రతి ఇంటికి వెళ్లి సేవ చేశా.. నేనేంటో ప్రజలను అడిగితే తెలుస్తుంది. ఉప ఎన్నికలో పోటీపై సీఎం స్పష్టత ఇస్తారు. గతంలో మూడుసార్లు గెలిచాను. ఒక ఉప ఎన్నికలో 1,600 ఓట్లతో ఓడిపోయాను. ఇప్పుడు పరిస్థితులు చాలా అనుకూలంగా ఉన్నాయి. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ఫలితాలే ఇక్కడా రిపీట్ అవుతాయి. ఖైరతాబాద్ దానం నాగేందర్ అడ్డా. కలిసి పనిచేస్తాం.. తప్పకుండా గెలుస్తాం" అని దానం నాగేందర్ అన్నారు.

# ఒక వికెట్ పడింది, త్వరలో మరికొన్ని వికెట్లు ..

మొదటిపేజీ తరువాయి

దానం నాగేందర్ బీఆర్ఎస్ టికెట్‌పై పోటీ చేసి గెలుపొందిన తరువాత కాంగ్రెస్‌లో చేరడంపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి, బీజేపీ ఎమ్మెల్యే హైకోర్టులో కేసు దాఖలు చేశారు. పార్టీ ఫిరాయింపుల చట్టం ప్రకారం దానంపై అనర్హత వేయాలని కోర్టును కోరారు.

దాదాపు రెండు సంవత్సరాల వరకు ఇరువాదనలు విన్న హైకోర్టు రెండు రోజుల క్రితం దానం నాగేందర్‌పై అనర్హత వేసింది. అనర్హత చెల్లదని సుప్రీంకోర్టులో దానం నాగేందర్ పిటిషన్ వేయగా గురువారం పిటిషన్‌ను పరిశీలించింది. ఈ విషయంలో హైకోర్టు ఇచ్చిన తీర్పును సమర్థించడంతో ఖైరతాబాద్ నియోజకవర్గానికి ఉప ఎన్నిక జరగనుంది.

### దసరాలోపు యాదాద్రి థర్మల్ విద్యుత్

# కేంద్రం పూర్తి చేయాలి

మొదటిపేజీ తరువాయి

సింగరేణి నుంచి జీ 9 బొగ్గు కు ఉన్న అవకాశాలపై సీఎం, డిప్యూటీ సీఎం లు ఆరా తీశారు. గత ప్రభుత్వం బొగ్గు బ్లాకుల వేలంలో పాల్గొనకపోవడంతో జీ 9 బొగ్గును సింగరేణి సరఫరా చేయలేదని అధికారులు

తేల్చి చెప్పారు. సింగరేణిలో ఇప్పటికే 14 బొగ్గు బ్లాకులు మూతపడ్డాయని అధికారులు వివరించారు. రాష్ట్రంలో ప్రస్తుతం నెలకొన్న విద్యుత్ అవసరాల దృష్ట్యా మహానది కోల్ ఫీల్డ్స్, కోల్ ఇండియా నుంచి బొగ్గు కొనుగోలుకు చర్యలు ప్రారంభించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క లు ఆదేశాలు జారీ చేశారు. తక్షణమే కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డితో చర్చించాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు.

# ప్రణయ్ పరువు హత్యకేసు.. చర్లపల్లి జైల్లో శిక్ష అనుభవిస్తున్న ఖైదీ మృతి



చర్లపల్లి (హైదరాబాద్): ప్రేమ వివాహం చేసుకున్న నల్గొండ జిల్లా మిర్యాలగూడకు చెందిన ప్రణయ్ హత్య కేసు(గాతీఖుఋఖుఎ ఎబతీఁవతీ ఝఁంవ)లో జీవితఖైదు అనుభవిస్తున్న అబ్దుల్ బారీ (50) చర్లపల్లి జైలులో గుండెపోటుతో మృతి చెందాడు. గురువారం మధ్యాహ్నం 3గంటల సమయంలో గుండెపోటు రావడంతో జైలు సిబ్బంది వెంటనే సికింద్రాబాద్ గాంధీ ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ అబ్దుల్ బారీ మృతి చెందాడు. 2018 సెప్టెంబర్ 14న నల్గొండ జిల్లా మిర్యాలగూడలో సంచలనం సృష్టించిన పెరుమాళ్ల ప్రణయ్ పరువు హత్య కేసులో బారీ నాల్గో నిందితుడు. గుజరాత్‌కు చెందిన మాజీ హోంమంత్రి హరేన్ పాండ్యా హత్య కేసులోనూ అబ్దుల్ బారీ నిందితుడిగా ఉన్నాడు.

తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన, నల్గొండ జిల్లా మిర్యాలగూడలో 2018లో జరిగిన పెరుమాళ్ల ప్రణయ్‌కుమార్ పరువు హత్య కేసులో ఒకరికి ఉరిశిక్ష, మరో ఆరుగురికి జీవితఖైదు విధిస్తూ నల్గొండ ఎస్సీ, ఎస్టీ కేసుల విచారణ ప్రత్యేక న్యాయస్థానం, రెండో అదనపు సెషన్స్ జిల్లా కోర్టు గతేడాది మార్చిలో సంచలన తీర్పు ఇచ్చింది. ఈ కేసులో ప్రథమ ముద్దాయి తిరునగరు మారుతీరావు... 2020లో హైదరాబాద్‌లో ఆత్మహత్యకు పాల్పడ్డాడు. దీంతో అతనిపై విచారణను న్యాయస్థానం అప్పుడే నిలిపివేసింది. ఐదేళ్ల తొమ్మిదినెలల సుదీర్ఘ విచారణ తర్వాత.. హత్యలో కీలక పాత్రధారి సుభాష్‌కుమార్‌శర్మకు ఉరిశిక్ష, ఏ3: అస్గర్ అలీ, ఏ4: అబ్దుల్ బారీ, ఏ5: అబ్దుల్ కరీం, ఏ6: శ్రవణ్‌కుమార్ (మారుతీరావు తమ్ముడు), ఏ7: శివ (మారుతీరావు కారుడ్రైవర్), ఏ8: నిజాం (ఆటోడ్రైవర్)కు జీవిత ఖైదు విధిస్తూ న్యాయస్థానం అప్పట్లో తీర్పు ఇచ్చింది.

# సీఈసీ రాజీనామా చేయకుంటే 'జంతర్ మంతర్ 2.0'! - సీజేపీ

మొదటిపేజీ తరువాయి

ఎన్నికల సంఘం ప్రత్యేక సమగ్ర సవరణ అంశంపై కాక్రోచ్ జనతా పార్టీ తీవ్ర స్థాయిలో స్పందించింది. ప్రధాన ఎన్నికల కమిషనరు (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ 48 గంటల్లో రాజీనామా చేయాలని డిమాండ్ చేసింది. లేదంటే జంతర్ మంతర్ వద్ద మరోసారి నిరసన కార్యక్రమాన్ని చేపడతామని హెచ్చరించింది. సర్‌పై జాతీయ మీడియాలో వచ్చిన కథనాలతో దుమారం చెలరేగిన నేపథ్యంలో దిల్లీలో మీడియా సమావేశం ఏర్పాటు చేసిన సీజేపీ ప్రతినిధులు.. త్వరలో జరగబోయే అన్ని రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలనూ నిలిపివేయాలని డిమాండ్ చేశారు.

"రెండు రోజుల్లోగా సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయకుంటే దేశ వ్యాప్తంగా నిరసనలు చేపడతాం. అనంతరం దిల్లీలో జంతర్ మంతర్ 2.0 తప్పకుండా చేపట్టి తీరుతాం. ఎన్నికల్లో అవకతవకలు జరిగాయని భావిస్తే విపక్షాలు ఎన్నికల ప్రక్రియలో పాల్గొనవద్దు. ప్రజాస్వామ్యానికి సీఈసీ ఓ ముప్పులా తయారయ్యారు. ఓటు హక్కు రద్దు చేసేందుకు ఆయన ఎవరు?" అని సీజేపీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే ప్రశ్నించారు.

'సర్'పై ఈసీల ఢీ.. మీడియాలో కథనాలతో దుమారం

సీజేపీ కో-కన్వీనర్ సౌరవ్ దాస్ మాట్లాడుతూ.. మూడు డిమాండ్లను ఈసీ ముందు ఉంచుతున్నామని చెప్పారు. సీఈసీ రాజీనామా చేయడంతోపాటు ఆయనపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలన్నారు. సర్‌ను నిలిపివేసి 2025 ఓటర్ల జాబితానే పరిగణనలోకి తీసుకోవాలని, సర్‌కు సంబంధించిన ఫైళ్లన్నింటినీ సుప్రీం కోర్టు నియమించిన కమిటీ ఆధీనంలో ఉంచాలని కోరారు.

# జ్ఞానేశ్ కుమార్‌పై అభిశంసనకు విపక్షాలు సిద్ధం!

మొదటిపేజీ తరువాయి

ఎన్నికల సంఘంలో విభేదాలున్నట్లు ఇటీవల జాతీయ మీడియాలో కథనాలు రావడంతో విపక్షాలు అప్రమత్తమయ్యాయి. ఈ క్రమంలో ప్రధాన ఎన్నికల కమిషనరు జ్ఞానేశ్ కుమార్‌ను తొలగించాలని కోరుతూ పార్లమెంటు ఉభయ సభల్లో తీర్మానాన్ని ప్రవేశపెట్టేందుకు సిద్ధమవుతున్నట్లు తెలిసింది. ఇందుకు సంబంధించి తీర్మానం ముసాయిదాను రూపొందించే పనిలో నిమగ్నమయ్యాయని, న్యాయ నిపుణుల పరిశీలన అనంతరం వారం రోజుల్లో ఈ నోటీసులు ఇవ్వనున్నట్లు సంబంధిత వర్గాల సమాచారం. సీఈసీపై నోటీసులకు సంబంధించి జాతీయ స్థాయిలో విపక్షాలు కలిసి పనిచేస్తున్నాయని తెలుస్తోంది. అయితే, సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌ను తొలగించేందుకు ప్రయత్నాలు చేస్తున్న విపక్షాలు.. పార్లమెంటులో తీర్మానం ప్రవేశపెట్టడం మూడోసారి కావడం గమనార్హం. గతంలో ఓసారి ఉభయ సభల్లో నోటీసులు ఇచ్చినప్పటికీ అవి తిరస్కరణకు గురయ్యాయి. ఆ తర్వాత సీఈసీని తొలగించాలని కోరుతూ ఏప్రిల్ 24న 73 మంది విపక్ష ఎంపీలు తీర్మానాన్ని ప్రవేశపెట్టగా.. ప్రస్తుతం అది రాజ్యసభలో పెండింగులో ఉంది. తాజాగా ఎన్నికల కమిషన్‌లో భిన్నాభిప్రాయాల అంశం తెరమీదకు రావడంతో ప్రధాన కమిషనరు తొలగింపునకు విపక్షాలు మరోసారి ప్రయత్నాలు మొదలుపెట్టాయి.

# మూడో బిడ్డకు జన్మనిస్తే.. రూ.50 వేల ఎఫ్‌డీ!

మొదటిపేజీ తరువాయి

తమ సామాజిక వర్గంలో తగ్గుతున్న జనాభాను వృద్ధి చేసే ఉద్దేశంతో.. గుజరాత్‌లోని 'కచ్ కడ్వా పాటిదార్ సమాజ్' ఒక సరికొత్త పథకాన్ని ప్రకటించింది. తమ సమాజానికి చెందిన దంపతులు మూడో సంతానానికి జన్మనిస్తే.. వారికి రూ.50 వేల ఫిక్స్‌డ్ డిపాజిట్ బహుమతిగా ఇస్తామని వెల్లడించింది. అంతేకాకుండా, ఆ జంటను ఘనంగా సత్కరిస్తామని తెలిపింది.

దక్షిణ గుజరాత్‌లో ఈ సామాజిక వర్గానికి చెందినవారు దాదాపు 17 వేల మంది ఉన్నారు. అయితే, కొన్నేళ్లుగా వీరి జనాభా క్రమంగా తగ్గుముఖం పడుతోంది. ఇటీవల నిర్వహించిన కేకేపీఎస్ దక్షిణ గుజరాత్ జోనల్ సమావేశంలో ఇదే అంశంపై చర్చ జరిగింది. యువ జంటలు ఒక బిడ్డతో సరిపెట్టుకోవడం, లేదా అసలు సంతానం వద్దనుకోవడం వంటి ధోరణులపై ప్రతినిధులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో జనాభాను పెంచడంతోపాటు, పెద్ద కుటుంబాలను ప్రోత్సహించడమే లక్ష్యంగా ఈ పథకాన్ని ప్రవేశపెట్టినట్లు తెలిపారు. ఆడపిల్ల పుట్టిన కుటుంబానికి అండగా నిలిచేందుకు, సంపాదనపరులు లేని కుటుంబాలను ఆర్థికంగా ఆదుకునేందుకు ఇప్పటికే అనేక పథకాలు అమలు చేస్తున్నట్లు చెప్పారు.

ఇదే తరహాలో సూరత్ పార్శీ పంచాయత్ కూడా జనాభా ప్రోత్సాహక పథకాన్ని అమలు చేస్తోంది. మూడో బిడ్డను కనే దంపతులకు ఆర్థిక సాయం అందిస్తోంది. ఈ పథకం కింద మూడో బిడ్డకు 25 ఏళ్లు వచ్చే వరకు నెలకు రూ.5,000 చొప్పున అందిస్తున్నామని, దేశవ్యాప్తంగా ప్రస్తుతం 39 జంటలు ఈ పథకం ద్వారా లబ్ధి పొందుతున్నాయని పంచాయత్ అధ్యక్షుడు డా.హోమీ దూద్‌వాలా వెల్లడించారు.

# తెలంగాణలో నేడు, రేపు భారీ నుంచి అతిభారీ వర్షాలు

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: రాష్ట్రంలో పలుచోట్ల ఈ నెల 24, 25, 26 తేదీల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని వాతావరణశాఖ ఎరుపు రంగు హెచ్చరికలు జారీ చేసింది. బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర వాయుగుండం పశ్చిమ-వాయవ్య దిశగా కదులుతూ బుధవారం రాత్రికి ఉత్తరాంధ్ర, దక్షిణ ఒడిశా తీరాల మధ్య కళింగపట్నం సమీపంలో తీరం దాటే అవకాశం ఉందని తెలిపింది. దీని ప్రభావంతో తెలంగాణలో రానున్న మూడు రోజులు విస్తారంగా వర్షాలు కురిసే అవకాశం ఉంది. గురువారం కుమురంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో అతి భారీ నుంచి అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. రాష్ట్రంలో భారీ నుంచి అత్యంత భారీవర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణశాఖ హెచ్చరించిన నేపథ్యంలో రెడ్ ఎలర్ట్ జారీ చేసిన జిల్లాల కలెక్టర్లు మరింత అప్రమత్తంగా ఉండాలని విపత్తు నిర్వహణశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదేశించారు.

# దానం నాగేందర్‌పై సుప్రీం తీర్పు రాజ్యాంగ విజయం:

మొదటిపేజీ తరువాయి



ఈ మేరకు ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. భాజపా చేసిన న్యాయపోరాటం వల్లే ఈ విజయం దక్కిందని చెప్పారు. ఇదే స్ఫూర్తితో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న రాజ్యాంగ వ్యతిరేక చర్యలపై కోర్టులు, క్షేత్రస్థాయిలో పోరాటాలు కొనసాగిస్తామన్నారు. ఫిరాయింపుల నిరోధక చట్టాన్ని అమలు చేయాల్సిన సీఎం రేవంత్ రెడ్డి.. స్వయంగా ఫిరాయింపులను ప్రోత్సహించడం కంచే చేను మేసిన వైనాన్ని తలపించిందని విమర్శించారు. ఇకనైనా పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలతో రాజీనామాలు చేయించి ఉపఎన్నికకు వెళ్లాలన్నారు.

# సిరిసిల్ల పట్టణంతో పాటు వివిధ మండలాలు, గ్రామాల్లో రేపు జరిగే గణేష్ నిమజ్జనోత్సవానికి పటిష్ట భద్రతా ఏర్పాట్లు పూర్తి.

- సుమారుగా 300 మంది పోలీసు అధికారులు,సిబ్బందితో పటిష్ట భద్రత.
- డి.జే లకు ఎట్టి పరిస్థితుల్లో అనుమతి లేదు..రీల్స్, సెల్ఫీల పేరుతో ప్రమాదకర చర్యలకు దూరంగా ఉండాలి.
- వేములవాడతో పాటుగా వివిధ మండలాలు, గ్రామలలో ప్రశాంతగా ముగిసిన గణేష్ నిమార్జనం.
- నిర్ణిత సమయానికి నిమర్జనం పూర్తి చేసి గణేష్ మండపాల నిర్వాహకులు పోలీస్ వారికి సహకరించాలి.

రాజన్న సిరిసిల్ల జిల్లా / సెప్టెంబర్ 24 ప్రజాదివాస్

సిరిసిల్ల పట్టణంతో పాటుగా వివిధ మండలాలు, గ్రామాల్లో రేపు జరిగే గణేష్ నిమజ్జనోత్సవం ప్రశాంతంగా,సురక్షితంగా నిర్వహించేందుకు పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేపట్టినట్లు జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే తెలిపారు.నిమజ్జనం సందర్భంగా సుమారుగా 300 మంది పోలీస్ అధికారులు, సిబ్బందితో బందోబస్తు,ట్రాఫిక్ నియంత్రణ, రూట్ డైవర్షన్లు తదితర భద్రతా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. శోభాయాత్రలు వెళ్లే మార్గాలు, ప్రధాన కూడళ్లు, నిమజ్జన ప్రాంతాలు, రద్దీగా ఉండే ప్రదేశాల్లో ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా పికెట్లు, పుషింగ్ పార్టీలను ఏర్పాటు చేసి, నిరంతరం పర్యవేక్షణ చేపడుతున్నట్లు ఎస్పీ పేర్కొన్నారు.వేములవాడతో పాటు జిల్లాలోని వివిధ మండలాలు, గ్రామాల్లో గణేష్ నిమజ్జనోత్సవం ప్రశాంత వాతావరణంలో, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా విజయవంతంగా ముగిసిందని,రేపు శోభాయాత్ర, నిమార్జనం నిర్వహించే మండపాల నిర్వాహకులు నిర్దేశించిన సమయానికి శాంతియుత వాతావరణంలో నిమార్జనం పూర్తి అయ్యేలా, ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా పోలీసుల సూచనలకు అనుగుణంగా ప్రణాళిక చేసుకోవాలని, ఏలాంటి గొడవలు,అవాంఛనీయ సంఘటనలు, ప్రమాదాలు జరగకుండా శాంతియుత వాతావరణంలో శోభయాత్ర సాగేలా సహకరించాలని కోరారు.గణేష్ శోభాయాత్ర సమయంలో రీల్స్, సెల్ఫీలు తీసుకునే క్రమంలో ప్రమాదకరంగా వాహనాలపైకి ఎక్కడం, క్రేన్లు లేదా విగ్రహాలపైకి ఎక్కడం, నీటి ప్రాంతాల వద్ద ప్రమాదకరంగా సెల్ఫీలు తీసుకోవడం, వాహనాల కదలికలకు అడ్డుగా నిలబడటం వంటి చర్యలకు పాల్పడవద్దని సూచించారు. సోషల్ మీడియాలో వీడియోలు, రీల్స్ కోసం తమ ప్రాణాలను ప్రమాదంలోకి నెట్టుకోవద్దని, ప్రతి ఒక్కరూ వ్యక్తిగత భద్రతతో పాటు ఇతరుల భద్రతను కూడా దృష్టిలో ఉంచుకోవాలన్నారు.గణేష్ నిమజ్జనం, శోభాయాత్రలో నిబంధనలు తప్పక పాటించాలి.- నిమజ్జనం రోజున ఎట్టి



పరిస్థితుల్లోనూ డీజేలకు అనుమతి లేదు.నిబంధనలకు విరుద్ధంగా డీజేలు వినియోగిస్తే చర్యలు తప్పవు. - గణేష్ మండపాల నిర్వాహకులు నిర్దేశించిన సమయానికి ఆలస్యం చేయకుండా నిమజ్జన కార్యక్రమాన్ని పూర్తి చేయాలి.- శోభాయాత్ర సమయంలో ఇతరుల మనోభావాలను దెబ్బతీసే విధంగా పాటలు వినిపించడం, బాణాసంచా కాల్చి ప్రజలకు ఇబ్బందులు కలిగించడం వంటి చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు.- శోభాయాత్రలో క్రమపద్ధతిలో క్యూ పాటిస్తూ, వాహనాలు మంచి కండిషన్‌లో ఉండేలా నిర్వాహకులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి.- మద్యం సేవించి శోభాయాత్రలో పాల్గొని ఇతరులకు ఇబ్బందులు కలిగిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటాం.- శోభాయాత్రలో ఎలాంటి ఇబ్బందులు ఏర్పడిన పోలీస్ వారికి సమాచారం అందించాలి.- శోభాయాత్ర సందర్భంగా పాల్గొనే భక్తులకు, ముఖ్యంగా మహిళలు మరియు చిన్నారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిర్వాహకులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి.

# ముస్తాబాద్ మండల వార్డు మెంబర్స్ ఫోరం ఇన్చార్జిగా చందన అంజయ్య నియమాకం

ముస్తాబాద్/ సెప్టెంబర్24 ప్రజా దివాస్




తెలంగాణ వార్డు మెంబర్స్ ఫోరంను మండల స్థాయిలో మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో, ఫోరం వ్యవస్థాపక అధ్యక్షురాలు నాగబెల్లి జ్యోతి ఆదేశాల మేరకు తెలంగాణ వార్డు మెంబర్ల ఫోరం రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జ్ కొమ్ము రాజశేఖర్ ఆధ్వర్యంలో ముస్తాబాద్ మండలం తెలంగాణ వార్డు మెంబర్ల ఫోరం ఇన్చార్జిగా చిప్పలపల్లి గ్రామానికి చెందిన చందన అంజయ్య ను నియమించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని వార్డు సభ్యులను సమన్వయం చేసుకుంటూ, వారి సమస్యల పరిష్కారం, హక్కులు, సంక్షేమం కోసం అంకిత భావంతో పనిచేస్తూ, తెలంగాణ వార్డు మెంబర్ల ఫోరంను మరింత బలోపేతం చేయడానికి చాయ శక్తుల కృషి చేస్తానని మండల బాధ్యతను అప్పగించిన తెలంగాణ వార్డు మెంబర్స్ ఫోరం వ్యవస్థాపకురాలు నాగబెల్లి జ్యోతి , రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జ్ కొమ్ము రాజశేఖర్ కు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

# డిగ్రీ దోస్త్ స్పాట్ అడ్మిషన్లకు చివరి తేదీ 25-09-2027

రాజన్న సిరిసిల్ల జిల్లా / సెప్టెంబర్ 24 ప్రజాదివాస్




సిరిసిల్ల అగ్రహారం: గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ సిరిసిల్ల అగ్రహారంలో ఖ+ 2026--27 విద్యా సంవత్సరానికి దోస్త్ స్పాట్ అడ్మిషన్లకు 25-09-2027 చివరి తేదీ అని కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ టి. శంకర్ తెలిపారు.డిగ్రీలో ప్రవేశం పొందాలని ఆసక్తి ఉన్న, ఇప్పటివరకు అడ్మిషన్ పొందని విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఆసక్తి ఉన్న విద్యార్థులు అవసరమైన ధ్రువపత్రాలతో కళాశాలను సంప్రదించి, అందుబాటులో ఉన్న కోర్సులు మరియు సీట్ల వివరాలను తెలుసుకోవాలని కోరారు. దోస్త్ కోఆర్డినేటర్ శ్రీ జి. శ్రీధర్ రావు మాట్లాడుతూ, డిగ్రీ విద్యను కొనసాగించాలనుకునే విద్యార్థులు 25-09-2027లోగా స్పాట్ అడ్మిషన్ ప్రక్రియను పూర్తి చేసుకోవాలని సూచించారు.డిగ్రీలో చేరాలనుకునే విద్యార్థులు ఈ చివరి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కళాశాల యాజమాన్యం విజ్ఞప్తి చేసింది.

# క్రాప్ బుకింగ్ లో వేగం పెంచాలి

- జిల్లాలో ఎరువులకు కొరత లేదు
- ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణం లక్ష్యం చేరుకోవాలి
- ప్రత్యామ్నాయ పంటల సాగును పెంచాలి
- వ్యవసాయ శాఖ, ఉద్యానవన శాఖ, పీఏసీ ఎస్ సెక్రటరీలు, అసిస్టెంట్ రిజిస్ట్రార్లు, మార్క్ ఫెడ్ అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష

రాజన్న సిరిసిల్ల జిల్లా / సెప్టెంబర్ 24 ప్రజాదివాస్

వ్యవసాయ శాఖ అధికారులు క్రాప్ బుకింగ్ లో వేగం పెంచాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. క్రాప్ బుకింగ్, ఎరువుల సరఫరా, ఆయిల్ పామ్ సాగు, ప్రత్యామ్నాయ పంటల సాగు పై జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్.. వ్యవసాయ శాఖ, ఉద్యానవన శాఖ, పీఏసీ ఎస్ సెక్రటరీలు, అసిస్టెంట్ రిజిస్ట్రార్లు, మార్క్ ఫెడ్ అధికారులతో కలిసి జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. జిల్లాలో ఇప్పటివరకు క్రాప్ బుకింగ్ 56 శాతం పూర్తి అయిందని, మిగతా బుకింగ్ ను ప్రణాళిక ప్రకారం పూర్తి చేయాలని ఆదేశించారు. వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలిస్తూ.. పర్యవేక్షణ చేస్తూ లక్ష్యాన్ని పూర్తి చేయాలని సూచించారు.

**23వేల మెట్రిక్ టన్నులు సరఫరా..**

జిల్లాలో ఖరీఫ్ సీజన్ లో వివిధ పంటల సాగు





కోసం వ్యవసాయ శాఖ అంచనాల మేరకు మొత్తం 21,000 వేల మెట్రిక్ టన్నుల ఎరువులు అవసరమని జిల్లా కలెక్టర్ వెల్లడించారు. ఇప్పటి వరకు 23 వేల మెట్రిక్ టన్నులు విక్రయాలు పూర్తి అయ్యాయని తెలిపారు. ఇంకా రెండు వేల మెట్రిక్ టన్నుల ఎరువులు నిలువ ఉన్నాయని, జిల్లాలో ఎరువులకు కొరత లేదని స్పష్టం చేశారు. రైతులు ఆందోళన చెందవద్దని సూచించారు. వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు అందుబాటులో ఉండి సేవలు అందించాలని ఆదేశించారు.

**ఆయిల్ పామ్ సాగువైపు ప్రోత్సహించాలి**

ఆయిల్ పామ్ తో వచ్చే లాభాలు, ప్రభుత్వ సబ్సిడీపై రైతులకు అవగాహన కల్పిస్తూ.. సాగు వైపు ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపు నిచ్చారు. ఆయిల్ పామ్ మద్దతు ధర, దిగుబడి రైతులకు కలిగే ఆర్థిక ప్రయోజనాలు, ప్రభుత్వ ప్రోత్సాహకాలు, సబ్సిడీలపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. రైతులకు అందుబాటులో ఉండాలని ఉద్యాన, వ్యవసాయ శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఆయిల్ పామ్ టన్ను ధర ప్రస్తుతం రూ. 24025 ఉందని వెల్లడించారు. రైతుల నుంచి ప్లాంట్, డ్రిప్ డీడీలు తీసుకుని సాగు లక్ష్యాన్ని సాధించాలని సూచించారు. జిల్లాలోని ఆయా మండలాల్లో ఆయిల్ పామ్ దిగుబడి వస్తుందని, జిల్లాకు సమీపంలోనే ఫ్యాక్టరీ అందుబాటులోకి వచ్చిందని తెలిపారు. రైతులను ప్రోత్సహించాలని పిలుపు నిచ్చారు.

**లాభాలు వివరించాలి**

ఎల్ నినో ప్రభావంతో వర్షపాతం తక్కువగా నమోదు అవుతుందని తెలిపారు. రైతులు ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలని సూచించారు. వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులు, పీ ఏ సీ ఎస్ అధికారులు, సిబ్బంది క్షేత్ర స్థాయిలో ప్రత్యామ్నాయ పంటలు సాగు చేసేలా రైతులను ప్రోత్సహించాలని పిలుపు నిచ్చారు. ఆయిల్ పామ్, కూరగాయలు, పండ్ల తోటలు, పప్పు ధాన్యాలు, ఇతర పంటలు సాగు చేసేలా .. లాభాలు వివరించాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. సమావేశంలో జిల్లా ఉద్యానవన శాఖ అధికారి ఆర్.శరత్ బాబు, జిల్లా వ్యవసాయ అధికారిణి అఫ్జల్ బేగం, సహకార శాఖ అధికారి రామకృష్ణ, ఉద్యానవన శాఖ, వ్యవసాయ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఛలో రాజన్న సిరిసిల్ల జిల్లా.. ముదిరాజ్ సింహగర్జన

- రిజర్వేషన్, విద్య, ఉద్యోగ, వృత్తి, రాజకీయ హక్కుల కోసం ఆత్మగౌరవ పోరాటం



వేములవాడ / సెప్టెంబర్ 24 ప్రజాదివాస్

రాజన్న సిరిసిల్ల జిల్లాలో ముదిరాజ్ సింహగర్జన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు శ్రీ పెద్దమ్మ తల్లి ముదిరాజ్ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు చొక్కాల రాము తెలిపారు.గురువారం వేములవాడ పట్టణంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ..ముదిరాజ్‌లను ప్రస్తుతం ఉన్న బీసీ-డి నుంచి బీసీ-ఏ కేటగిరీలోకి మార్చాలని డిమాండ్ చేశారు. అలాగే 50 సంవత్సరాలు నిండిన ముదిరాజ్‌లకు పెన్షన్ అందించాలని కోరారు.రిజర్వేషన్, విద్య, ఉద్యోగ, వృత్తి, రాజకీయ హక్కుల సాధనతో పాటు ముదిరాజ్‌ల ఆత్మగౌరవం కోసం ఈ పోరాటాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ నెల 26వ తేదీన మధ్యాహ్నం 12 గంటలకు వేములవాడ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో ముదిరాజ్ సింహగర్జన కార్యక్రమం నిర్వహించనున్నట్లు వెల్లడించారు.ముదిరాజ్‌లు, సంఘం నాయకులు, యువత, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని చొక్కాల రాము పిలుపునిచ్చారు.

# ముఖ్యమంత్రి సభా స్థలాన్ని పరిశీలించిన విప్ ఆది శ్రీనివాస్

రాజన్న సిరిసిల్ల జిల్లా / సెప్టెంబర్ 24 ప్రజాదివాస్

రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ఈ నెల 30వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటించనున్న నేపథ్యంలో సభా ఏర్పాట్లు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. ఈ క్రమంలో గురువారం రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ జిల్లా ఎస్పీ మహేష్ బి. గీతేతో కలిసి సభా స్థలాన్ని పరిశీలించారు.సభా ప్రాంగణంలో చేపట్టాల్సిన ఏర్పాట్లు, వేదిక నిర్మాణం, ప్రజలు కూర్చునే ప్రదేశాలు, వాహనాల పార్కింగ్, ట్రాఫిక్ నియంత్రణ తదితర అంశాలపై అధికారులతో చర్చించారు. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పటిష్టమైన ఏర్పాట్లు చేపట్టాలని అధికారులకు సూచించారు.సభకు పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరయ్యే అవకాశం ఉన్నందున భద్రతా చర్యలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఎస్పీ మహేష్ బి. గీతేతో విప్ ఆది శ్రీనివాస్ చర్చించారు. సభను విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు..







# భూ భారతి – రీసర్వేపై రైతులకు అవగాహన సదస్సు

- సమస్యల పరిష్కారానికి అధికారుల హామీ.. పల్లిమక్తలో ఘనంగా గ్రామసభ



కోనరావుపేట మండలం / సెప్టెంబర్ 24 ప్రజాదివాస్

కోనరావుపేట మండలం పల్లిమక్త గ్రామ పంచాయతీ ఆవరణలో 'భూ భారతి' – భూ రీసర్వే ప్రక్రియపై రైతులకు సమగ్ర అవగాహన కల్పించేందుకు సర్పంచ్ జిన్న అనూష అనిల్ కుమార్ అధ్యక్షతన గురువారం ప్రత్యేక గ్రామసభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆర్‌డీఓ, ఎంఆర్‌ఓ మరియు అడిషనల్ సర్వేయర్ హాజరై రైతులకు భూ రీసర్వే ప్రయోజనాలను, దానికి సంబంధించిన పలు అంశాలను వివరంగా తెలియజేశారు. ప్రతీ రైతు ఈ సర్వేలో ప్రత్యక్షంగా పాల్గొని, తమ ఆధీనంలో ఉన్న భూమికి సంబంధించిన సరిహద్దులు, పత్రాల వివరాలను అధికారులకు అందించి భూ రికార్డులను పక్కాగా నమోదు చేయించుకోవాలని కోరారు. ఈ సందర్భంగా గ్రామ రైతులు తమ భూములకు సంబంధించి ఎదుర్కొంటున్న పలు సమస్యలు, సందేహాలను అధికారుల దృష్టికి తీసుకురాగా.. ఆర్‌డీఓ, ఎంఆర్‌ఓలు వాటిపై తగిన సూచనలు చేస్తూ, సమస్యల పరిష్కారానికి అవసరమైన మార్గదర్శకాలను అందించారు. రైతులకు ఇబ్బంది కలగకుండా పారదర్శకంగా సర్వే పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్, సింగిల్ విండో డైరెక్టర్, మండల సర్వేయర్, జీపీఓ, ఇతర గ్రామ స్థాయి ప్రభుత్వ ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు మరియు పెద్ద సంఖ్యలో గ్రామ ప్రజలు, రైతులు పాల్గొన్నారు.

# ఎనగల్ లో నీటిలో దిగి రైతులు, గ్రామస్తుల వినూత్న నిరసన



- ఎనగల్ వాగుపై వంతెన నిర్మించాలని డిమాండ్..

చందుర్తి మండలం / సెప్టెంబర్ 24 ప్రజాదివాస్

చందుర్తి మండలంలోని ఎనగల్ ఎల్లమ్మ ఆలయం సమీపంలో గురువారం రాత్రి కురిసిన భారీ వర్షానికి ఒర్రె ఉధృతంగా ప్రవహించడంతో రాకపోకలు పూర్తిగా స్తంభించిపోయాయి. వాగు ఉధృతి పెరగడంతో పొలాలకు వెళ్లే రైతులు, పశువుల కాపరులు, గీత కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ సందర్భంగా పాలకుల నిర్లక్ష్య వైఖరిపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ రైతులు, గ్రామస్తులు ప్రవహిస్తున్న నీటిలో నిలబడి వినూత్న రీతిలో నిరసన తెలిపారు. వంతెన నిర్మాణంపై ఎన్నిసార్లు అధికారులకు, ప్రజాప్రతినిధులకు విన్నవించినా పట్టించుకోవడం లేదని, ప్రతి వర్షాకాలంలోనూ ఇదే నరకం పునరావృతమవుతోందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. వాగు దాటలేక గౌడన్నలు చెట్ల వద్దకు వెళ్లలేకపోతున్నారని, గొర్రెల కాపరులు, ఎరువులు తీసుకెళ్లే రైతులు రాకపోకలు సాగించలేక అవస్థలు పడుతున్నారని పేర్కొన్నారు. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు తక్షణమే స్పందించి ఎనగల్ వాగుపై త్వరితగతిన వంతెన నిర్మించి సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు.

# రుద్రవరం సింగిల్ విండో చైర్మన్‌గా పిల్లి కనకయ్య బాధ్యతల స్వీకరణ

- రైతాంగ సంక్షేమమే ధ్యేయం: నూతన ప్యాక్స్ చైర్మన్ కనకయ్య
- యూరియా, ఎరువుల కొరత లేకుండా చూస్తాం: పిల్లి కనకయ్య
- రైతులకు ఏ కష్టమొచ్చినా ముందుంటా: రుద్రవరం 'సింగిల్ విండో' చైర్మన్
- విప్ ఆది శ్రీనివాస్ సహకారంతో సొసైటీ అభివృద్ధికి కృషి: పిల్లి కనకయ్య



వేములవాడ / సెప్టెంబర్ 24 ప్రజాదివాస్

వేములవాడ అర్బన్ మండలం రుద్రవరం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (సింగిల్ విండో) నూతన చైర్మన్‌గా పిల్లి కనకయ్యతో పాటు 11 మంది డైరెక్టర్లు గురువారం నాడు పదవీ బాధ్యతలు స్వీకరించారు. స్థానిక సింగిల్ విండో కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఈ ప్రత్యేక కార్యక్రమానికి వేములవాడ మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, ఆత్మ కమిటీ చైర్మన్ ముస్కు ముకుందా రెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరై, నూతన చైర్మన్‌ను శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. బాధ్యతల స్వీకరణ అనంతరం నూతన ప్యాక్స్ చైర్మన్ పిల్లి కనకయ్య మాట్లాడుతూ... స్థానిక రైతాంగానికి ఏ కష్టం వచ్చినా తాను ఎల్లవేళలా ముందు వరుసలో ఉండి అండగా ఉంటానని స్పష్టం చేశారు. "వ్యవసాయమే అధారంగా జీవిస్తున్న రైతన్నల సమస్యలను పరిష్కరించడమే నా మొదటి ప్రాధాన్యత అన్నారు. రైతులు ఎదుర్కొంటున్న యూరియా కొరత, ఇతర ఎరువులు, విత్తనాల సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకుంటాం అన్నారు. ఏ ఒక్క రైతుకు కూడా విత్తనాలు, ఎరువుల విషయంలో ఇబ్బంది కలగకుండా సొసైటీ ద్వారా సకాలంలో అందిస్తామని, రైతుల సంక్షేమానికి, సింగిల్ విండో అభివృద్ధికి పాలకవర్గ సభ్యులందరినీ కలుపుకొని నిరంతరం శ్రమిస్తాను" అని ఆయన వెల్లడించారు. రైతు సేవే లక్ష్యంగా పని చేస్తానని, తనపై నమ్మకంతో ఈ బాధ్యతలను అప్పగించి, ఈ పదవికి అవకాశం కల్పించిన స్థానిక శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌కు ఆయన ప్రత్యేకంగా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. తన పదవీ కాలంలో సొసైటీ ద్వారా లభించే అన్ని రకాల ప్రభుత్వ పతకాలను అర్హులైన రైతులందరికీ అందేలా పారదర్శకంగా వ్యవహరిస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో పాలకవర్గ సభ్యులు, డైరెక్టర్లు, స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ గ్రామాల సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, సొసైటీ పరిధిలోని పలువురు రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని పిల్లి కనకయ్యకు శుభాకాంక్షలు తెలిపారు.

# వేములవాడలో వర్షాలతో వాయిదా పడ్డ రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు

- తదుపరి అక్టోబర్ 1 నుంచి 4 వరకు నిర్వహణ..
- 33 జిల్లాల జట్లకు సమాచారం అందించిన నిర్వాహకులు
- నేడు వేములవాడలో మీడియా సమావేశం నిర్వహించిన నిర్వాహకులు





వేములవాడ / సెప్టెంబర్ 24 ప్రజాదివాస్

వేములవాడ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఈ నెల 26 నుంచి 29 వరకు అత్యంత వైభవంగా నిర్వహించేందుకు తలపెట్టిన రాష్ట్రస్థాయి పురుషులు, మహిళల కబడ్డీ పోటీలు తాత్కాలికంగా వాయిదా పడ్డాయి. గత కొద్ది రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలు, తుపాను ప్రతికూల వాతావరణ పరిస్థితుల కారణంగానే ఈ నిర్ణయం తీసుకోవాల్సి వచ్చిందని కబడ్డీ సంఘం ప్రతినిధులు, నిర్వాహకులు గురువారం ఒక ప్రకటనలో వెల్లడించారు. ఈ సందర్భంగా టోర్నమెంట్ నిర్వాహకులు మాట్లాడుతూ... ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ప్రత్యేక చొరవ, ఆధ్వర్యంలో ఈ రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలను నిర్వహించేందుకు అన్ని రకాల ఏర్పాట్లు దాదాపు పూర్తి చేశామని తెలిపారు. మైదానం ప్రాంగణం, క్రీడాకారులకు వసతి, భోజన సదుపాయాలు సహా సర్వం సిద్ధం చేసినప్పటికీ, ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల వల్ల క్రీడా ప్రాంగణం బురదమయంగా మారిందని పేర్కొన్నారు. వాతావరణం అనుకూలించకపోవడం వల్ల క్రీడాకారులు గాయపడే ప్రమాదం ఉందని, వారి ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని పోటీలను వాయిదా వేస్తున్నట్లు వివరించారు. రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ అనుమతితో పాటు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సూచనల మేరకు, మళ్లీ ఈ పోటీలను అక్టోబర్ 1వ తేదీ నుంచి 4వ తేదీ వరకు వేములవాడలోనే నిర్వహించాలని రీషెడ్యూల్ చేసినట్లు ప్రకటించారు. పోటీల తేదీల మార్పు సమాచారాన్ని ఇప్పటికే రాష్ట్రంలోని అన్ని 33 జిల్లాల కబడ్డీ అసోసియేషన్లకు, ఆయా జిల్లాల జట్లకు చేరవేసినట్లు స్పష్టం చేశారు. అక్టోబర్ 1 నుంచి ప్రారంభమయ్యే ఈ టోర్నమెంట్‌ను క్రీడాభిమానులు మెచ్చే రీతిలో, మునుపెన్నడూ లేని విధంగా అత్యంత ఘనంగా, విజయవంతంగా నిర్వహిస్తామని నిర్వాహకులు ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో జ.ఎ. సంపత్ రావు రాష్ట్ర కబడ్డీ సంఘం ఉపాధ్యక్షులు, జిల్లా అధ్యక్షులు ముస్కు మల్లారెడ్డి, కార్యదర్శి సింగారపు తిరుపతి, కబడ్డీ అడ్వైసర్ నాగుల లక్ష్మి నారాయణ, జాయింట్ కార్యదర్శి సోమినేని బాలు, పొత్తూరి నరేష్ బండారి సాయి తదితరులు పాల్గొన్నారు..

# అండర్-19 జాతీయ క్రికెట్‌కు ఎంపికైన క్రీడాకారిణి అక్షరకు ఘన సన్మానం

- జమ్మూ కాశ్మీర్‌లో జరిగే పోటీల్లో తెలంగాణ ప్రతిభ చాటాలి: తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ డిమాండ్




రాజన్న సిరిసిల్ల జిల్లా / సెప్టెంబర్ 24 ప్రజాదివాస్

ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటూనే కష్టపడి అండర్-19 జాతీయ స్థాయి క్రికెట్‌కు ఎంపికైన గంభీరావుపేట మండలానికి చెందిన బత్తుల అక్షరను గురువారం సిరిసిల్ల ప్రెస్ క్లబ్‌లో ఘనంగా సన్మానించారు. తెలంగాణ ఉద్యమకారుల రాజన్న సిరిసిల్ల జిల్లా జేఏసీ చైర్మన్ గజ్జెల దేవరాజ్ ఆధ్వర్యంలో ఈ అభినందన సభ నిర్వహించారు. గంభీరావుపేట మండలం మల్లారెడ్డిపేట గ్రామానికి చెందిన బత్తుల నర్సిములు--లక్ష్మి దంపతుల కుమార్తె అక్షర సాధారణ కుటుంబ నేపథ్యం ఉన్నప్పటికీ క్రికెట్‌పై ఉన్న మక్కువతో కష్టపడి శిక్షణ పొందింది. వివిధ స్థాయిల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి 2025లో ఖమ్మంలో, 2026లో సంగారెడ్డిలో జరిగిన రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీల్లో విశేషంగా రాణించింది. సిరిసిల్ల ప్రభుత్వ పాఠశాల పీఈటీ డేవిడ్ పర్యవేక్షణలో మెరుగైన మెళకువలు నేర్చుకుని, త్వరలో జమ్మూ కాశ్మీర్‌లో జరగనున్న అండర్-19 జాతీయ స్థాయి క్రికెట్ పోటీలకు తెలంగాణ జట్టు తరఫున అర్హత సాధించింది. ఈ సందర్భంగా జేఏసీ చైర్మన్ గజ్జెల దేవరాజ్ మాట్లాడుతూ... గ్రామీణ ప్రాంత ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటూ జాతీయ స్థాయికి ఎంపికవ్వడం సిరిసిల్ల జిల్లాకే గర్వకారణమని కొనియాడారు. అక్షర క్రీడా వికాసానికి, మరింత ముందుకు వెళ్లేందుకు వ్యక్తిగతంగా క్రికెట్ కిట్‌ను అందిస్తానని హామీ ఇచ్చారు. ప్రభుత్వం, జిల్లా కలెక్టర్ తక్షణమే స్పందించి అక్షరకు అవసరమైన ఆర్థిక, క్రీడా ప్రోత్సాహన్ని అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు తెలంగాణ ఉద్యమకారులు, జేఏసీ నాయకులు, క్రీడాభిమానులు పాల్గొని అక్షరకు శుభాకాంక్షలు తెలిపారు.

# వర్షంతో ఆలస్యమవుతున్న వినాయక నిమజ్జనం

- వేములవాడలో కొనసాగుతున్న శోభాయాత్ర..



వేములవాడ / సెప్టెంబర్ 24 ప్రజాదివాస్

వేములవాడ పట్టణంలో గణేష్ నిమజ్జన శోభాయాత్ర గురువారం మధ్యాహ్నం కుడా కొనసాగుతోంది. బుధవారంతో నవరాత్రి ఉత్సవాలు ముగిసినప్పటికీ, రాత్రి నుంచి కురుస్తున్న వర్షం కారణంగా పలు మండపాల వద్ద విగ్రహాల కదలిక నిలిచిపోయింది. దీంతో నిర్దేశిత సమయానికి నిమజ్జన ప్రక్రియ పూర్తి కాలేదు. మధ్యాహ్నమైనా శోభాయాత్రలు కొనసాగుతుండటంతో పోలీసులు రంగంలోకి దిగారు. ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా, నిమజ్జన ప్రక్రియ త్వరితగతిన ప్రశాంత వాతావరణంలో పూర్తయ్యేలా చూసేందుకు అవసరమైన చర్యలు చేపట్టారు.

# పోతుగల్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు దుస్తుల పంపిణి

**- పూర్వ విద్యార్థుల సౌజన్యంతో దాదాపు 80 వేలతో 190 మందికి దుస్తులు**
**- హాజరైన మండల విద్యాధికారి రవీందర్**
**- పూర్వ విద్యార్థుల అభినందించిన గ్రామ పాలకవర్గం.**



ముస్తాబాద్ /సెప్టెంబర్ 24 ప్రజా దివాస్

రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం పోతుగల్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇంచార్జి ప్రధానో పాధ్యాయులు మామిండ్ల భూపతి అధ్యక్షతన విద్యార్థులకు దాదాపు 80 వేల రూపాయల విలువ గల 190 దుస్తులను పాఠశాల పూర్వ విద్యార్థుల సౌజన్యంతో గురువారం విద్యార్థులకు గ్రామ సర్పంచ్ పెద్దిగారి యాదమ్మ,మండల విద్యాధికారి అంబటి రవీందర్ చేతుల మీదుగా ఉప సర్పంచ్ కోల కృష్ణ, వార్డు సభ్యుడు జంగ రాజు,కాంగ్రెస్ జిల్లా నాయకుడు పెద్దిగారి శ్రీనివాస్,యూత్ నాయకుడు వరి వెంకటేష్ కలిసి విద్యార్థులకు అందజేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మాట్లాడుతూ మన పెద్ద బడిలో విద్యను అభ్యసించి వివిధ హోదాలో స్థిరపడిన పూర్వపు విద్యార్థులంతా పాఠశాల 75 వసంతాల వేడుకలు ఫిబ్రవరి 13 న ఘనంగా నిర్వహించడం జరిగిందని తెలిపారు.వారు చదిన బడికి మౌలిక వసతులకొరకు కొంత ఆర్థిక సహాయం అందించారు.ఆ డబ్బుతోనే ఈరోజు విద్యార్థిని విద్యార్థులకు (రెడ్,గ్రీన్,బ్లూ,ఎల్లో )రంగు రంగుల దుస్తులు ఉచితంగా అందజేయడం జరిగిందన్నారు.అలాగే బాలుర పాఠశాలలో 8వ తరగతి విద్యార్థులకు సంకల్ప సిద్ది చారిటి బాలికల పాఠశాల విద్యార్థినిలకు అప్స్ చైర్మన్ వరి జ్యోతి-వెంకటేష్ ఎన్ ఎమ్ఎమ్ఎస్ పుస్తకాలను ఉచితంగా అందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చలో సిరిసిల్ల కార్యక్రమం విజయవంతం చేద్దాం

**- ముదిరాజ్ సంఘం సభ్యులు**



ముస్తాబాద్/ సెప్టెంబర్ 24 ప్రజా దివాస్

ముస్తాబాద్ మండల కేంద్రంలో పలు గ్రామాల ముదిరాజ్ సంక్షేమ సంఘం అధ్యక్షులను కార్యదర్శిలను గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ముదిరాజ్ సోదరులను చలో రాజన్న సిరిసిల్ల జిల్లా సింహ గర్జన కు ప్రతి గ్రామ ముదిరాజ్ బిడ్డను జన సేకరణ చేసేందుకు ముదిరాజ్ ముద్దుబిడ్డ ముస్తాబాద్ మండల అధ్యక్షులు పిట్ల విట్టల్ ఆధ్వర్యంలో మాట ఇచ్చిన ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి అయ్యా నీవు ఇచ్చిన మాటకు కట్టుబడి అసెంబ్లీలో మాట్లాడగల శక్తి గల మహనీయులు కానీ అసెంబ్లీలో గొంతు విప్పలేదు నీవు ఈనెల 30 తారీఖున సిరిసిల్ల గడ్డపై అడుగు పెడుతున్న ముఖ్యమంత్రి ఇచ్చిన మాట నిలబెట్టుకో వాలని ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ప్రతి గ్రామానికి వెళ్లడం జరిగింది ఇందులో పాల్గొన్నవారు,సిడబ్ల్యుఎఫ్ సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యుడు మండల ప్రధాన కార్యదర్శి జిల్లా శ్రీకాంత్ మండల ఉపాధ్యక్షులు జినుక మల్లేష్ ముదిరాజుల ఆత్మగౌరవ సింహ గర్జన సభను విజయవంతం చేసేందుకు అన్ని గ్రామ శాఖ ముదిరాజ్ అధ్యక్షులను సమకూర్చి ఈ పోరాటానికి ముఖ్యంగా ముదిరాజులకు రిజర్వేషన్ తక్కువగా ఉంది రిజర్వేషన్ పెంచాలి లేదా బి సి డి నుంచి బీసీఏలోకి మార్చాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గొంతు విప్పి చెప్పేందుకే కామారెడ్డిలో మాట ఇచ్చాడు కాబట్టి ఆ మాటను నిలబెట్టుకోవాలని ఈనెల 26 సిరిసిల్ల కార్యక్రమం విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు

# ప్రజల్లో కాంగ్రెస్ కే కౌంట్ డౌన్ ప్రారంభమైంది..

**- వేములవాడ శివునితో ఆటలు వద్దు.. ప్రజల్లోకి వస్తే వాస్తవం తెలుస్తుంది**
**- 34 నెలల్లో ఏం అభివృద్ధి చేశారు? కాంగ్రెస్ ప్రభుత్వాన్ని, స్థానిక ఎమ్మెల్యే ఆదిని ప్రశ్నించిన చల్మెడ**

వేములవాడ / సెప్టెంబర్ 24 ప్రజాదివాస్

కాంగ్రెస్ ప్రభుత్వం, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌పై బీఆర్ఎస్ వేములవాడ నియోజకవర్గ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీ నరసింహారావు తీవ్రంగా మండిపడ్డారు ఒకవైపు ఎలినో ప్రభావంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటుండగా... వారికి కావాల్సిన సాగునీరు, విద్యుత్, ఎరువులు లాంటి ప్రధాన సమస్యలను గాలికి వదిలేసి ఫామ్ హౌస్ చుట్టూ తిరిగితే ఏమి వస్తుంది... రైతులు అష్ట కష్టాలు పడుతుంటే కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు ఎంపీలు వాహనాల్లో విహారయాత్ర చేస్తున్నారని మండిపడ్డారు...ఎత్తిపోతల ద్వారా కనీసం నియోజకవర్గానికి సాగునీరు తీసుకువచ్చి ఈ ప్రాంత రైతులను ఆదుకోవాలి... మల్కపేట రిజర్వాయర్ ఇప్పటివరకు ఒక్క టీఎంసీ మాత్రమే నింపారు... మధ్యమా నీరులో 24 టీఎంసీల నీరు నిలువ ఉంది... మూడు టీఎంసీల నీటిని నింపి రైతుల మీద ఈ ప్రాంత ప్రజల మీద ప్రేమ ఉంటే సాగునీరు ఇవ్వు....

**యూరియాను కూడా దొరకకుండా చేసిన దౌర్భాగ్య ప్రభుత్వం మీది...**

అసలు రాజన్న సిరిసిల్ల జిల్లాను యూనిట్ గా చేసి రైతులకు యూరియా ఎలా ఇస్తారు...? వేములవాడ శత్రాజ్ పల్లె రైతుకు గంభీరావుపేట్ లో ఒక బస్తా... వీర్నపల్లిలో ఒక బస్తా... ముస్తాబాదులో ఒక బస్తా వస్తే ఎట్లా తెచ్చుకుంటారు....కనీసం రైతులను రైతు అవసరాలను గుర్తించి ఒక మండలాన్ని యూనిట్ గా చేయకుండా జిల్లాను యూనిట్ చేసి యూరియా పంపిణీ చేస్తున్న మీ దౌర్భాగ్యపు పరిపాలనే ఇందుకు నిదర్శనం... అష్ట కష్టాలు పడి పంటను పండిస్తే గడిచిన యాసంగి పంటను కొనుగోలు చేయకుండా రైతులను అరిగోస పెట్టిన మీరా మాట్లాడేది....నీ రుద్రంగి గ్రామంలోనే గెలిచి మూడేళ్ల దగ్గర కావస్తున్న అభివృద్ధికి దిక్కులేదు...30 పడకల ఆసుపత్రి నిర్మాణం చేపడితే ఇప్పటి వరకు కూడా పూర్తి కాలేదు... సాక్షాత్తు డిజిపితో పోలీస్ స్టేషన్ భవనం కడుతున్నానని ప్రారంభిస్తే ఇంతవరకు అతిగతి లేదు...

**ముందు మీ ఊరు సంగతి చూసుకో....**

ప్రజా సమస్యలను గాలికి వదిలేసి.... మా నాయకులను విమర్శిస్తే మీ స్థాయి పెద్దది అనుకుంటున్నావు... ఖబర్దార్ ఇంకొకసారి మాట్లాడితే మొత్తం నీ చిట్టా విప్పాల్సిన వస్తుంది.....

**మీ వ్యక్తిగత వ్యవహారంలో ది జోక్యం చేసుకోవద్దని ఇప్పటిదాకా మాట్లాడలేదు...**

బరాబర్ నువ్వు ఏం చేస్తున్నావ్? ఇక్కడ ఏం కొంటున్నావ్.... ఎక్కడి నుంచి డబ్బులు వస్తున్నాయి అన్ని బహిరంగ పరుస్తా.... కేటీఆర్ ను విమర్శించే స్థాయి మీకు లేదు....“శివునితో ఆటలు వద్దు.. వేములవాడ ప్రజలతో ఉంటే పరిస్థితి ఏంటో తెలుస్తుంది” అని చల్మెడ వ్యాఖ్యానించారు. పట్టణంలో ప్రజల మధ్య తిరిగి వారి అభిప్రాయాలను తెలుసుకోవాలని సూచించారు. అసలు రాజన్న అభివృద్ధి ఎలా జరుగుతుందో ప్రజలందరికీ తెలుసు.... నువ్వు చేస్తున్న పనులకు ప్రణాళిక ఉందా.... ఉంటే గోపురం ఎందుకు చిన్నదిగా అయింది పెద్దదిగా చేస్తా అని స్వామీజీ దగ్గరికి ఎందుకు వెళ్లావు....రాజన్న ఆలయ అభివృద్ధి పేరిట మీరు తిరిగిన విహారయాత్రలకు ఇప్పటివరకు 30లక్షల రూపాయలు దుర్వినియోగం అయ్యాయి.. ప్రతిదానికి కార్లు ఫ్లైట్లు... ఖర్చులన్నీ స్వామివారికి భారంగా చేస్తున్నావ్....అడుగుదామా సిమెంట్ కట్టడాల గురించి.... వేములవాడ రాజన్న ఆలయ అభివృద్ధిపై ఎక్కడ మాట్లాడదాం.... ప్రజల్లోకి వెళ్లి ఎవరి కౌంటన్ ప్రారంభమైందో అడుగుదామా....

**కాంగ్రెస్ కు కౌంట్‌డౌన్ ప్రారంభమైందన్న చల్మెడ**

కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజల్లో కౌంట్‌డౌన్ ప్రారంభమైందని చల్మెడ అన్నారు. “34 నెలల పాలనలో వేములవాడ నియోజకవర్గానికి చేసిన అభివృద్ధి ఏమిటో ప్రజలకు వివరించండి. మాటలతో కాదు.. పనులతో సమాధానం చెప్పాలి” అని ఆయన ప్రశ్నించారు... కౌంటన్ పై ప్రజల్లోకి వెళ్లి రైతులను అడుగుదామా.... వేములవాడ రాజన్న భక్తులను అడుగుదామా... విద్యార్థులను అడుగుదామా... ఎక్కడ అడుగుదాము నువ్వే స్థలం చెప్పు....!బీఆర్ఎస్



అధినేత కేసీఆర్, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావులను విమర్శించడంపై సమయం వెచ్చించే బదులు ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం పనిచేయాలని సూచించారు.

**“సిరిసిల్ల అడ్డా.. కేటీఆర్ అడ్డా”**

సిరిసిల్ల నియోజకవర్గంలో కేటీఆర్‌కు ఉన్న రాజకీయ అనుబంధాన్ని ప్రస్తావిస్తూ చల్మెడ వ్యాఖ్యలు చేశారు. “సిరిసిల్ల అడ్డా.. కేటీఆర్..అడ్డా” అని పేర్కొంటూ, రాబోయే ఎన్నికల్లో కేటీఆర్ లక్ష మెజార్టీ మెజారిటీతో గెలవడం ఖాయం...నీ కళ్ళకు సిరిసిల్ల అభివృద్ధి కనిపించడం లేదా... మెడికల్ కాలేజ్, జేఎన్టీయూ, వ్యవసాయ కళాశాల, నర్సింగ్ కళాశాల, అపరిల్ పార్క్.. చెప్పుకుంటా పోతే వందలు ఉన్నాయి...

**ఆది శ్రీనివాస్‌కు సూచన**

వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ బీఆర్ఎస్ నేతలపై వ్యాఖ్యలు చేసే ముందు నియోజకవర్గంలోని ప్రజా సమస్యలు, అభివృద్ధి పనులపై దృష్టి పెట్టాలని చల్మెడ సూచించారు.“మాట్లాడే ముందు ఒక్కసారి ఆలోచించండి. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కారం చూపండి. రాజకీయ విమర్శల కంటే ప్రజా అభివృద్ధే ముఖ్యమని గుర్తించండి” అని అన్నారు.తెలంగాణ గడ్డలో...గులాబీ జెండా ఎగురుతుందన్న చల్మెడ తెలంగాణలో బీఆర్ఎస్ తిరిగి అధికారంలోకి వస్తుందని చల్మెడ విశ్వాసం వ్యక్తం చేశారు. ప్రజల సమస్యలు, అభివృద్ధి, సంక్షేమం వంటి అంశాలపై బీఆర్ఎస్ ప్రజల తరఫున ప్రశ్నిస్తూనే ఉంటుందని తెలిపారు.

**“ప్రజల తీర్పే అంతిమం.**

అధికారంలో ఉన్నవారు ప్రజల కోసం పనిచేయాలి. 34 నెల్లో చేసిన అభివృద్ధిపై ప్రజలకు సమాధానం చెప్పాలి. రాజకీయ విమర్శలతో ప్రజా సమస్యలను పక్కదారి పట్టించలేరు” అని చల్మెడ అన్నారు.

# మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం పెట్టాలి

**- హాస్టల్ ఆవరణ పరిశుభ్రంగా ఉండాలి**
**- జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**
**- సిరిసిల్లలోని గిరిజన సంక్షేమ శాఖ హాస్టల్ లో జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ**



రాజన్న సిరిసిల్ల జిల్లా / సెప్టెంబర్ 24 ప్రజాదివాస్

విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని గిరిజన సంక్షేమ శాఖ హాస్టల్ లో జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా అధికారులు, సిబ్బంది హాజరు రిజిస్టర్ తనిఖీ చేశారు. విద్యార్థుల సంఖ్యను అడిగి తెలుసుకొని.. వారి హాజరు రిజిస్టర్ పరిశీలించారు. మెనూ చార్ట్ పరిశీలించి.. కిచెన్ గోదాంలో బియ్యం, పప్పులు, కూరగాయలు ఇతర ఆహార పదార్థాలను నాణ్యతను తనిఖీ చేశారు. మెనూ ప్రకారం ఈ రోజు ఆహార పదార్థాలు సిద్ధంగా ఉన్నాయో పరిశీలించారు.అనంతరం వసతి గదులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ .. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని ఆదేశించారు. హాస్టల్ ఆవరణ పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని ఆదేశించారు. విద్యార్థులు హాస్టల్ లో వసతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రణాళిక ప్రకారం చదవాలని, అనుకున్న లక్ష్యం చేరుకోవాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆకాంక్షించారు.

# బొప్పాపూర్ హైస్కూల్‌లో మొక్కలు నాటిన సర్పంచ్ ఇల్లందుల గీతాంజలి శ్రీనివాస్ రెడ్డి

**- మధ్యాహ్న భోజనం పరిశీలన**

ఎల్లారెడ్డిపేట మండలం / సెప్టెంబర్ 24 ప్రజాదివాస్

బొప్పాపూర్ హైస్కూల్‌లో పచ్చదనం పెంపొందించేందుకు గ్రామ సర్పంచ్ ఇల్లందుల గీతాంజలి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. పాఠశాల ఆవరణలో వివిధ రకాల మొక్కలను నాటి వాటి సంరక్షణకు చర్యలు తీసుకోవాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని సర్పంచ్ అన్నారు.



మధ్యాహ్న భోజనాన్ని పరిశీలన

అనంతరం బొప్పాపూర్ హైస్కూల్‌లో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని సర్పంచ్ ఇల్లందుల గీతాంజలి శ్రీనివాస్ రెడ్డి పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన, పరిశుభ్రమైన భోజనం అందించాలని సిబ్బందికి సూచించారు. భోజనం నాణ్యత, పరిశుభ్రతపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు పద్మా రెడ్డి, పోచంపల్లి మంగ, భానురాజు, ప్రధానోపాధ్యాయులు కిష్టారెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# అండర్-19 జాతీయ క్రికెట్‌కు ఎంపికైన క్రీడాకారిణి అక్షరకు ఘన సన్మానం

- జమ్మూ కాశ్మీర్‌లో జరిగే పోటీల్లో తెలంగాణ ప్రతిభ చాటాలి: తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ డిమాండ్





కొనరావుపేట మండలం / సెప్టెంబర్ 24 ప్రజాదివాస్

ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటూనే కష్టపడి అండర్-19 జాతీయ స్థాయి క్రికెట్‌కు ఎంపికైన గంభీరావుపేట మండలానికి చెందిన బత్తుల అక్షరను గురువారం సిరిసిల్ల ప్రెస్ క్లబ్‌లో ఘనంగా సన్మానించారు. తెలంగాణ ఉద్యమకారుల రాజన్న సిరిసిల్ల జిల్లా జేఏసీ చైర్మన్ గజ్జెల దేవరాజ్ ఆధ్వర్యంలో ఈ అభినందన సభ నిర్వహించారు. గంభీరావుపేట మండలం మల్లారెడ్డిపేట గ్రామానికి చెందిన బత్తుల నర్సిములు--లక్ష్మి దంపతుల కుమార్తె అక్షర సాధారణ కుటుంబ నేపథ్యం ఉన్నప్పటికీ క్రికెట్‌పై ఉన్న మక్కువతో కష్టపడి శిక్షణ పొందింది. వివిధ స్థాయిల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి 2025లో ఖమ్మంలో, 2026లో సంగారెడ్డిలో జరిగిన రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీల్లో విశేషంగా రాణించింది. సిరిసిల్ల ప్రభుత్వ పాఠశాల పీఈటీ డేవిడ్ పర్యవేక్షణలో మెరుగైన మెళకువలు నేర్చుకుని, త్వరలో జమ్మూ కాశ్మీర్‌లో జరగనున్న అండర్-19 జాతీయ స్థాయి క్రికెట్ పోటీలకు తెలంగాణ జట్టు తరఫున అర్హత సాధించింది.ఈ సందర్భంగా జేఏసీ చైర్మన్ గజ్జెల దేవరాజ్ మాట్లాడుతూ... గ్రామీణ ప్రాంత ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటూ జాతీయ స్థాయికి ఎంపికవ్వడం సిరిసిల్ల జిల్లాకే గర్వకారణమని కొనియాడారు. అక్షర క్రీడా వికాసానికి, మరింత ముందుకు వెళ్లేందుకు వ్యక్తిగతంగా క్రికెట్ కిట్‌ను అందిస్తానని హామీ ఇచ్చారు. ప్రభుత్వం, జిల్లా కలెక్టర్ తక్షణమే స్పందించి అక్షరకు అవసరమైన ఆర్థిక, క్రీడా ప్రోత్సాహాన్ని అందించాలని విజ్ఞప్తి చేశారు. ?ఈ కార్యక్రమంలో పలువురు తెలంగాణ ఉద్యమకారులు, జేఏసీ నాయకులు, క్రీడాభిమానులు పాల్గొని అక్షరకు శుభాకాంక్షలు తెలిపారు.

# పౌష్టికాహారంతోనే చిన్నారుల సంపూర్ణ ఎదుగుదల

- శాస్త్రినగర్ అంగన్‌వాడీ కేంద్రంలో ఘనంగా 'పోషణ్' ఉత్సవం



వేములవాడ / సెప్టెంబర్ 24 ప్రజాదివాస్

పౌష్టికాహారం తీసుకోవడం ద్వారానే చిన్నారులలో శారీరక, మానసిక ఎదుగుదల సాధ్యమవుతుందని వేములవాడ 17వ వార్డు కౌన్సిలర్ కొండ్లెపు ముత్యం, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ అంజమ్మ పేర్కొన్నారు. గురువారం వేములవాడ పట్టణంలోని శాస్త్రినగర్ అంగన్‌వాడీ కేంద్రంలో నిర్వహించిన పోషణ కార్యక్రమంలో వారు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గర్భిణులు, బాలింతలు మరియు చిన్నారులకు ప్రభుత్వం తరఫున అందిస్తున్న పౌష్టికాహార నాణ్యతను, పంపిణీ తీరును లోతుగా పరిశీలించారు. అనంతరం వార్డు కౌన్సిలర్ కొండ్లెపు ముత్యం మాట్లాడుతూ... గర్భిణులు, బాలింతలు ఆరోగ్య విషయంలో సరైన జాగ్రత్తలు వహించాలని సూచించారు. సమతుల్యమైన ఆహారం తీసుకోవడం వల్ల తల్లి ఆరోగ్యం బాగుండటంతో పాటు కడుపులోని శిశువు సంపూర్ణ ఆరోగ్యంతో ఎదుగుతుందన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా ప్రభుత్వం అందజేస్తున్న పౌష్టికాహారం అర్హులందరికీ సక్రమంగా చేరేలా సిబ్బంది నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. కార్యక్రమంలో భాగంగా గర్భిణి గిన్నె సితారకు అంగన్‌వాడీ కేంద్రం ఆధ్వర్యంలో సాంప్రదాయబద్ధంగా శ్రీమంతం వేడుక నిర్వహించి, కానుకలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ అంజమ్మ, అంగన్‌వాడీ టీచర్ మిరియాల శోభ, ఆశా వర్కర్ విజయ, మున్సిపల్ వార్డు ఆఫీసర్, అంగన్‌వాడీ సిబ్బంది, బాలింతలు, గర్భిణులు మరియు చిన్నారులు పాల్గొన్నారు.

# చల్మెడ లక్ష్మీనరసింహారావుపై కాంగ్రెస్ నేతల ఘాటు విమర్శలు

- వేములవాడ అభివృద్ధిపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆరోపణ
- రైతు సంక్షేమం, రుణమాఫీపై కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరును ప్రస్తావించిన నేతలు
- సిరిసిల్ల, వేములవాడలో కాంగ్రెస్ బలోపేతం అవుతుందని వ్యాఖ్యలు





వేములవాడ / సెప్టెంబర్ 24 ప్రజాదివాస్

బీఆర్ఎస్ నాయకుడు చల్మెడ లక్ష్మీనరసింహారావు చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ నాయకులు తీవ్రంగా స్పందించారు. వేములవాడ నియోజకవర్గ అభివృద్ధి, ప్రభుత్వ హామీలు, రైతు సంక్షేమం వంటి అంశాలపై వాస్తవాలను వక్రీకరిస్తూ మాట్లాడుతున్నారని విమర్శించారు.గత 34 నెలల కాలంలో వేములవాడ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు ప్రభుత్వం కృషి చేసిందని తెలిపారు. ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు.రైతులకు రూ.2 లక్షల వరకు రుణమాఫీ అమలు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని, రైతు సంక్షేమానికి ప్రాధాన్యం ఇచ్చిన ప్రభుత్వం కాంగ్రెస్ అని అన్నారు. గత పాలనలో రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని ఆరోపించారు.అలాగే గత పాలకుల ఆస్తులు, భూకబ్జాలు, ఫామ్‌హౌస్‌ల అంశాలపై ప్రజలకు వాస్తవాలు తెలియజేస్తామని పేర్కొన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం అవుతోందని, సిరిసిల్ల ప్రాంతంలో కూడా పార్టీకి ప్రజాదరణ పెరుగుతోందని నాయకులు వ్యాఖ్యానించారు.అవగాహనతో, బాధ్యతాయుతంగా రాజకీయ వ్యాఖ్యలు చేయాలని చల్మెడ లక్ష్మీనరసింహారావుకు కాంగ్రెస్ నాయకులు సూచించారు.

# పుట్టగొడుగుల సాగుతో అదనపు ఆదాయం సాధ్యం

- బీజేఆర్ వ్యవసాయ కళాశాలలో 'ఆరోగ్య పుట్టగొడుగులు' శిక్షణ కార్యక్రమం
- రైతులు, మహిళలు, యువతకు స్వయం ఉపాధి అవకాశాలపై అవగాహన

రాజన్న సిరిసిల్ల జిల్లా / సెప్టెంబర్ 24 ప్రజాదివాస్



ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలోని బీజేఆర్ వ్యవసాయ కళాశాల, సిరిసిల్లలో గురువారం పుట్టగొడుగుల సాగుపై "ఆరోగ్య పుట్టగొడుగులు" శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అసోసియేట్ డీన్ డా. ఎస్. ఉపేందర్ శిక్షణను ప్రారంభించి మాట్లాడారు.పుట్టగొడుగుల సాగు ద్వారా రైతులు, మహిళా రైతులు, యువత తక్కువ పెట్టుబడితో అదనపు ఆదాయం పొందవచ్చని ఆయన తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో స్వయం ఉపాధి, చిన్నతరహా పారిశ్రామిక అవకాశాల పెంపుదలకు ఇటువంటి శిక్షణలు దోహదపడతాయని పేర్కొన్నారు.శిక్షణలో డా. ఎం. రాజేంద్ర ప్రసాద్ పుట్టగొడుగుల పెంపకం విధానాలు, సాగుకు అనుకూల వాతావరణం, సబ్‌స్ట్రేట్ తయారీ, స్పాన్ వినియోగం, వివిధ రకాల పుట్టగొడుగులు, సంరక్షణ, మార్కెటింగ్ అవకాశాలు, ఆదాయ వనరులపై ప్రాయోగిక అవగాహన కల్పించారు.కార్యక్రమంలో అసిస్టెంట్ ప్రొఫెసర్లు డా. అశ్విని, డా. హరికృష్ణ, డా. అనిల్ రెడ్డి, డా. మాధవి, డా. శ్వేత పాల్గొన్నారు. మహిళా రైతులు, రైతులు, బీఎస్సీ అగ్రికల్చర్ విద్యార్థులు, యువ పారిశ్రామికవేత్తలు, స్వయం ఉపాధి కోరుకునేవారు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.విద్యార్థులు సౌమ్య, హ్యాంపీ, కావేరి, శివకృష్ణ, కార్తిక్, అస్నా, శిరీష, లావణ్య, మానస, వైష్ణవి తదితరులు కార్యక్రమ నిర్వహణలో సహకరించారు.

# విద్యార్థులకు స్కూల్ యూనిఫామ్‌ల పంపిణీ..




ప్రజాదివాస్

మెదక్ జిల్లా నిజాంపేట మండల పరిధిలోని నస్కల్ గ్రామంలోని జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో విద్యార్థులకు ప్రభుత్వం అందజేసిన స్కూల్ యూనిఫామ్‌లను గురువారం పంపిణీ చేశారు. స్థానిక సర్పంచ్ నాతి అంజమ్మ లక్ష్మాగౌడ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్యం రెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులకు యూనిఫామ్‌లు అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడంతో పాటు విద్యార్థులకు నాణ్యమైన విద్య, టిఫిన్, మధ్యాహ్న భోజనం, స్కూల్ యూనిఫామ్‌లు వంటి సౌకర్యాలను కల్పిస్తోందన్నారు. పాఠశాలల అభివృద్ధికి ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతోందని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి మమత, ఉప సర్పంచ్ దేవరాజ్, వార్డు సభ్యులు రహీం, డీబీఎఫ్ జిల్లా అధ్యక్షుడు దుబాసి సంజీవ్, మండల మైనార్టీ శాఖ అధ్యక్షుడు సులేమాన్, దేశెట్టి శ్రీనివాస్, ఎల్లారెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఏకదంతా.. నమోస్తుతే అట్టహాసంగా అన్నప్రసాద వితరణ..



ప్రజాదివాస్

మండల కేంద్రం పాపన్నపేటలో హనుమాన్ యూత్ ఆధ్వర్యంలో వినాయక నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. పాత పోస్టాఫీస్ సమీపంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మండపంలో కొలువుదీరిన గణనాథుడికి అర్చకులు దిగంబర శర్మ ఆధ్వర్యంలో విశేష పూజలు నిర్వహించారు.గురువారం దాత శ్రీరాం సురేష్ ఆధ్వర్యంలో భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులకు క్రీడా పోటీలు నిర్వహించి, విజేతలకు ప్రోత్సాహకాలు అందించారు. అనంతరం ఎల్ఈడీ తెరపై 'ఇరుముడి' సినిమాను ప్రదర్శించారు.ఈ కార్యక్రమాల్లో హనుమాన్ యూత్ సభ్యులు శ్రీకాంత్, దుర్గేష్, యాదగిరి, అంబాజీ, శివగౌడ్, నవీన్, శ్రీను, దశరథ్, కృష్ణ, బేతయ్య తదితరులు పాల్గొన్నారు.

# విఘ్నేశ్వరుడిని దర్శించుకున్న బి.ఆర్.ఎస్. పార్టీ జిల్లా నాయకులు సోయం వీరభద్రం



ప్రజాదివాస్

గణేష్ నవరాత్రి ఉత్సవాల వెంకటద్రిగూడెం లో విఘ్నేశ్వరుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించినా జిల్లా భా.ర.స నాయకులు సోయం వీరభద్రం దమ్మపేట (మండలం) వెంకటద్రిగూడెం (గ్రామం) లో వినాయక నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్న ఉత్సవ కమిటీ సభ్యులను బి.ఆర్.ఎస్. పార్టీ జిల్లా నాయకులు సోయం వీరభద్రం అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినాయకుడి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. .ఈ కార్యక్రమంలో చవ్వా అయ్యప్ప,ఎలికె.శ్రీను, లోకేష్,కోటేశ్వరరావు,సోయం ఎర్రయ్య,బుద్దుల కృష్ణ పాల్గొన్నారు

ప్రజా దివాస్ తెలుగు దినపత్రిక
25-09-2026

# 13 ఏళ్ల నిరీక్షణకు తెర.. జగ్గారెడ్డి కృషి తో భూములు కోల్పోయిన పేదలకు ఇళ్ల పట్టాల పంపిణీ

- తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక ఇళ్ల స్థలాల కేటాయింపు కోసం వెలువడ్డ మొట్టమొదటి జి వో
- ఇళ్ల స్థలాల పంపిణీ పై గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాం లోనుండి కొనసాగుతున్న నిషేధం
- జగ్గారెడ్డి విజ్ఞప్తి మేరకు తొగర్ పల్లి లో ఇళ్ల స్థలాల కేటాయింపు కోసం 13 ఏళ్ల లో రాష్ట్రం లో మొట్టమొదటిసారిగా విడుదలైన జి.వో
- తొగర్పల్లి సర్వే నం.418లో 93 మంది లబ్ధిదారులకు 125 గజాల చొప్పున ఇంటి పట్టాలు పంపిణీ చేసిన నిర్మలా జగ్గారెడ్డి






ప్రజాదివాస్

ఏళ్ల తరబడి సొంతింటి స్థలం కోసం ఎదురుచూస్తున్న పేదల నిరీక్షణకు తెరపడింది. తొగర్పల్లి, అలియాబాద్ గ్రామాలకు చెందిన భూములు కోల్పోయిన లబ్ధిదారులకు ఇళ్ల స్థలాల పట్టాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. తొగర్పల్లి సర్వే నంబర్ 418లో మొత్తం 93 మంది లబ్ధిదారులకు 125 గజాల చొప్పున స్థలాలను కేటాయిస్తూ పట్టాలు అందజేశారు.కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో గతంలో ఇళ్ల స్థలాల కోసం పట్టాలు పొందినప్పటికీ, తదనంతర పరిణామాలతో లబ్ధిదారులకు స్థలాల పొజిషన్ అందకపోవడంతో సమస్య కొనసాగుతూ వచ్చింది. దీంతో తమకు కేటాయించిన స్థలాలను చూపించి, సొంతింటి కలను సాకారం చేయాలని లబ్ధిదారులు పలుమార్లు అధికారులను, ప్రజాప్రతినిధులను కోరుతూ వచ్చారు.

**2011లో కేటాయింపులు.. ఆ తర్వాత నిలిచిన ప్రక్రియ**

తొగర్పల్లి, అలియాబాద్ ప్రాంతాల్లో భూములు కోల్పోయిన కుటుంబాలకు గతంలో ఇళ్ల స్థలాల కేటాయింపు ప్రక్రియ చేపట్టారు. అయితే ప్రభుత్వం మారిన అనంతరం గతంలో జరిగిన కేటాయింపులు అమలులోకి రాకపోవడంతో లబ్ధిదారులు స్థలాల కోసం సంవత్సరాల తరబడి ఎదురుచూడాల్సి వచ్చింది.ఈ సమస్యపై మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి పలుమార్లు అసెంబ్లీలో ప్రస్తావించారు.

**మంత్రి పొంగులేటిని కలిసిన జగ్గారెడ్డి**

ఇళ్ల స్థలాల సమస్య పరిష్కారం కోసం మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి గత సంవత్సరం రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని కలిసి సమస్యను వివరించారు. అనంతరం మంత్రి అప్పటి సంగారెడ్డి జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతికి ఫోన్ చేసి, లబ్ధిదారులకు పొజిషన్ చూపించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు.

**నిర్మలా జగ్గారెడ్డి చేతుల మీదుగా పట్టాల పంపిణీ**

తొగర్పల్లి సర్వే నంబర్ 418లో లబ్ధిదారులకు నిర్మలా జగ్గారెడ్డి చేతుల మీదుగా పట్టాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ ప్రభు, సీడీసీ చైర్మన్ రామ్‌రెడ్డి, కొండాపూర్ తహసీల్దార్ అశోక్ తదితరులు పాల్గొన్నారు. 13 ఏళ్ల నిరీక్షణకు తెర.. జగ్గారెడ్డి కృషి తో భూములు కోల్పోయిన పేదలకు ఇళ్ల పట్టాల పంపిణీ ఇళ్ల స్థలాల పంపిణీ పై గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాం లోనుండి కొనసాగుతున్న నిషేధం జగ్గారెడ్డి కోరిక మేరకు తొగర్ పల్లి లో ఇళ్ల స్థలాల కేటాయింపు కోసం రాష్ట్రం లోనే మొట్టమొదటిసారిగా విడుదలైన జి.వో తొగర్పల్లి సర్వే నం.418లో 93 మంది లబ్ధిదారులకు 125 గజాల చొప్పున ఇంటి పట్టాలు పంపిణీ చేసిన నిర్మలా జగ్గారెడ్డి ఏళ్ల తరబడి సొంతింటి స్థలం కోసం ఎదురుచూస్తున్న పేదల నిరీక్షణకు తెరపడింది. తొగర్పల్లి, అలియాబాద్ గ్రామాలకు చెందిన భూములు కోల్పోయిన లబ్ధిదారులకు ఇళ్ల స్థలాల పట్టాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. తొగర్పల్లి సర్వే నంబర్ 418లో మొత్తం 93 మంది లబ్ధిదారులకు 125 గజాల చొప్పున స్థలాలను కేటాయిస్తూ పట్టాలు అందజేశారు.కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో గతంలో ఇళ్ల స్థలాల కోసం పట్టాలు పొందినప్పటికీ, తదనంతర పరిణామాలతో లబ్ధిదారులకు స్థలాల పొజిషన్ అందకపోవడంతో సమస్య కొనసాగుతూ వచ్చింది. దీంతో తమకు కేటాయించిన స్థలాలను చూపించి, సొంతింటి కలను సాకారం చేయాలని లబ్ధిదారులు పలుమార్లు అధికారులను, ప్రజాప్రతినిధులను కోరుతూ వచ్చారు.

**2011లో కేటాయింపులు.. ఆ తర్వాత నిలిచిన ప్రక్రియ**

తొగర్పల్లి, అలియాబాద్ ప్రాంతాల్లో భూములు కోల్పోయిన కుటుంబాలకు గతంలో ఇళ్ల స్థలాల కేటాయింపు ప్రక్రియ చేపట్టారు. అయితే ప్రభుత్వం మారిన అనంతరం గతంలో జరిగిన కేటాయింపులు అమలులోకి రాకపోవడంతో లబ్ధిదారులు స్థలాల కోసం సంవత్సరాల తరబడి ఎదురుచూడాల్సి వచ్చింది.ఈ సమస్యపై మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి పలుమార్లు అసెంబ్లీలో ప్రస్తావించారు.

**మంత్రి పొంగులేటిని కలిసిన జగ్గారెడ్డి**

ఇళ్ల స్థలాల సమస్య పరిష్కారం కోసం మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి గత సంవత్సరం రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని కలిసి సమస్యను వివరించారు. అనంతరం మంత్రి అప్పటి సంగారెడ్డి జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతికి ఫోన్ చేసి, లబ్ధిదారులకు పొజిషన్ చూపించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు.

**తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక వెలువడిన తొలి జి వో**

తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత వచ్చిన బిఆర్ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ స్కీమ్ తెచ్చిన నేపథ్యం లో రాష్ట్ర వ్యాప్తంగా ఇళ్ల స్థలాల కేటాయింపు పై నిషేధం విధించింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం లో సైతం ఇళ్ల స్థలాల పై అదే నిషేధం కొనసాగుతూ వస్తోంది. జగ్గారెడ్డి విజ్ఞప్తి మేరకు గత 13 ఏళ్ల తర్వాత తెలంగాణ రాష్ట్రం లో ఇళ్ల స్థలాల కేటాయింపు కోసం తొలి జీవో విడుదలైంది.

**నిర్మలా జగ్గారెడ్డి చేతుల మీదుగా పట్టాల పంపిణీ**

తొగర్పల్లి సర్వే నంబర్ 418లో లబ్ధిదారులకు నిర్మలా జగ్గారెడ్డి చేతుల మీదుగా పట్టాలు పంపిణీ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇళ్ల స్థల కేటాయింపు పై 13 ఏళ్లుగా నిషేధం ఉన్నా జగ్గారెడ్డి కృషి తో తొగర్ పల్లి లో ఇళ్ల స్థలాలకు పట్టాలు మంజూరు చేయడం సాధ్యం అయిందని నిర్మలా జగ్గారెడ్డి. అధికారులు గుర్తు చేశారు. తొగర్ పల్లి గ్రామానికి చెందిన 72 మంది, అలియాబాద్ గ్రామానికి చెందిన 21 మంది రైతులకు ఈరోజు పట్టాలు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ ప్రభు, సీడీసీ చైర్మన్ రామ్‌రెడ్డి, నాయకులు నర్సింహా రెడ్డి, కొండాపూర్, అలియాబాద్ గ్రామ సర్పంచులు,కొండాపూర్ తహసీల్దార్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## పాపకొల్లు గ్రామంలో వినాయక నవరాత్రి మహోత్సవాలు మహా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన గ్రామ సర్పంచ్ బాదవతు రాంబాబు గ్రామ పెద్దలు

ప్రజాదివాస్



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండలం పాపకొల్లు గ్రామంలో శ్రీ వరసిద్ధి వినాయక నవరాత్రులలో భాగంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు తీర్థ ప్రసాదాలు ముఖ్య అతిథిగా హాజరై మహా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన గ్రామ సర్పంచ్ బాదవతు రాంబాబు మాట్లాడుతూ గ్రామంలో పాడి పంటలు గ్రామ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని వరసిద్ధి వినాయకుడు స్వామి వారి ఆశీస్సులు గ్రామ ప్రజలు పై ఎల్లప్పుడూ ఉండాలని అందరికీ శ్రీ వరసిద్ధి వినాయక నవరాత్రుల వీడ్కోలు శుభాకాంక్షలు తెలియజేసినారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు రోకటి రమేష్, మున్నూరు కాపు సంఘం జూలూరుపాడు మండల అధ్యక్షులు మండల కాంగ్రెస్ నాయకులు రామిశెట్టి రాంబాబు, సొసైటీ డైరెక్టర్ పాపినివెంకయ్య, రోకటి సుధా, ఊడల పెద్ద శేషగిరి, చిన్న శేషగిరి, పాపిని రమేష్ పాపిని కిషోర్,,పాపిని మధు, ఊడల దినేష్, పురేటి కిట్టు , తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు

## తుఫాను కారణంగా ముంపుకు గురైన ఇళ్లలో సర్పంచ్ సహాయ చర్యలు



ప్రజాదివాస్

నారాయణపురం గ్రామపంచాయతీ, అశ్వరావుపేట మండలం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నిన్న, మొన్న ఎడతెరిపి లేకుండా కురిసిన భారీ వర్షం, తుఫాను కారణంగా నారాయణపురం గ్రామపంచాయతీలో కూతడి చిలకయ్య , పోలమూరు సౌజన్య ఇల్లు పూర్తిగా నీట మునిగిన విషయం తెలిసిన వెంటనే,సర్పంచ్. మడకం కుమారి ఆంధ్రయ్య , ఉప సర్పంచ్ ఆకుల శీను గ్రామపంచాయతీ కార్యదర్శి క్రాంతి కుమార్. ఉదయమే స్వయంగా అక్కడికి వెళ్లి దగ్గరుండి జేసీబీ సహాయంతో నీరు వెళ్లే మార్గాన్ని గుర్తించి, నీటిని వేరే డ్రైనేజీలకు మళ్లించి తొలగించడం జరిగింది.అలాగే గ్రామంలో అక్కడక్కడ డ్రైనేజీలలో నీళ్లు సరిగా వెళ్లక ఇబ్బంది పడుతున్న ప్రజల ఇళ్లలోని నీటిని తొలగించి, డ్రైనేజీలలో పూడికతీత పనులు చేయించడం జరిగింది. గ్రామంలో ఎక్కడా నీళ్లు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకున్నారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ రేపు, ఎల్లుండి కూడా వర్షాలు, తుఫాను ఉన్నందున ప్రజలందరూ జాగ్రత్తగా ఉండాలని, నీళ్లు మునిగిన వారికి తగిన సూచనలు చేశారు.గ్రామపంచాయతీజి పి ఓ కల్కి రమేష్. కూడా నీళ్లు మునిగిన ఇళ్లను పరిశీలించారు.

**ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు:**

– 4వ వార్డు మెంబర్ మడకం ఆంధ్రయ్య– కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు చినంచెట్టి నాగేంద్ర.– కాంగ్రెస్టీపీసీ మహిళా అధ్యక్షురాలు శ్రీమతి పెదపూడి సత్యవతి – కాంగ్రెస్ సీనియర్ పరిటాల సందీప్ కుమార్ – కాంగ్రెస్ యువ నాయకులు పసుపులేటి నరేష్ – సవరం సుబ్బారావు – కంద్రకొండ శ్రీను.– పల్లెల శివ , శ్రీకాంత్ – గ్రామ పెద్దలు, యువకులు, పంచాయతీ సిబ్బంది ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్నారు

## బోనగాని రాజ్ కుమార్‌ను పరామర్శించి రూ.5 వేల ఆర్థిక సహాయం అందించిన అల్లం స్వప్న బాల కిషోర్ రెడ్డి

- ప్రముఖ పారిశ్రామికవేత్త,సమాజ సేవకులు అల్లం స్వప్న బాల కిషోర్ రెడ్డి

ప్రజాదివాస్

కొమ్మాల గ్రామానికి చెందిన బోనగాని రాజ్ కుమార్ ఇటీవల కాలి శస్త్రచికిత్స చేయించుకుని అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న ప్రముఖ పారిశ్రామికవేత్త,సమాజ సేవకులు అల్లం స్వప్న బాల కిషోర్ రెడ్డి గీసుకొండ గ్రామ సర్పంచ్ వీరగోని రాజ్ కుమార్ ఆయనను పరామర్శించారు.ఈ సందర్భంగా ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని ధైర్యం చెప్పారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ రూ.5,000/– ఆర్థిక సహాయం అందించారు. ఆయన కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బట్ట మేకల శివ, సాయిలి మధు, బోగి శ్రీను, సాయిలి నరేందర్, మాడిశెట్టి కుమారస్వామి, చింతల రమేష్, జూలూరి కేదారి, మాడిశెట్టి రఘు, సాయిలి సాంబయ్య, సాయిలి వినయ్, మారబోయిన మహేందర్, మనుగొండ ఉపసర్పంచ్ యంబాడి సామ్రాజ్యం, గీసుకొండ సొసైటీ డైరెక్టర్ దౌడు సునీల్, మాజీ ఉప సర్పంచ్ పొగాకు బిక్షపతి, మాజీ ఎంపీటీసీ బానోతు శ్రీనివాస్, సాయిలి స్వామి, గుగులోతు



రాజు,దత్తు తండా టీం ఏ బి ఆర్ సభ్యులు బాధవత్ లాల్ సింగ్,మాజీ వార్డు మెంబర్ దౌడు రాజేష్, గాడిదల బొంద్యాలు, కొమ్మాల గణపతి యూత్ అసోసియేషన్ సభ్యులు, గ్రామ ప్రజలు, భక్తులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్మూర్ ఎస్ ఎస్ కె క్షత్రియ సమాజ్ ఆధ్వర్యంలో శ్రీ దత్తాత్రేయ లక్ష్మీనారాయణ ఆలయంలో గణపతి యజ్ఞం

- ఎస్ ఎస్ కె క్షత్రియ సమాజ్ అధ్యక్షుడు గటడి ఆనంద్ సీనియర్ (న్యాయవాది) కార్యదర్శి డీకే రాజేష్

ప్రజాదివాస్



ఆర్మూర్ ఎస్ ఎస్ కె క్షత్రియ సమాజ్ ఆధ్వర్యంలో శ్రీ దత్తాత్రేయ లక్ష్మీనారాయణ మందిరంలో గణపతి యజ్ఞం నిర్వహించడం జరిగింది. రాత్రి 8 గంటలకు గణపతి స్వామివారి అన్న ప్రసాదం కలదు. భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి పునీతులు కావాలని కోరుతున్నాము. గణపతి యజ్ఞం లో ఆర్మూర్ ఎస్ ఎస్ కె క్షత్రియ సమాజ్ అధ్యక్షుడు గటడి ఆనంద్ సీనియర్ (న్యాయవాది), కార్యదర్శి డీకే రాజేష్ మరియు కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## వాటర్ ప్లాంట్ల నిర్వహణపై ప్రత్యేక దృష్టి..

- కేదం లింగమూర్తి బాలవికాస సంస్థ రాష్ట్ర అధ్యక్షులు

ప్రజాదివాస్

బాలవికాస సంస్థ రాష్ట్ర అధ్యక్షుడు కేదం లింగమూర్తి ఉమ్మడి వరంగల్ జిల్లాలో బాలవికాస ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పలు వాటర్ ప్లాంట్లను సందర్శించి పరిశీలించారు. గిర్నిబాయి, రాజ్యా తండా, ఔజీ తండా తదితర గ్రామాల్లో ప్లాంట్ల పనితీరు, నిర్వహణ, రికార్డులు, ప్రజలకు తాగునీటి సరఫరా విధానాన్ని పరిశీలించారు. యంత్ర పరికరాల లోపాలతో పనిచేయని ప్లాంట్లను గుర్తించి, వాటికి త్వరితగతిన మరమ్మతులు చేపట్టి వినియోగంలోకి తీసుకురావాలని సంస్థ ప్రతినిధులను ఆదేశించారు.పలు రాష్ట్రాల్లో సుమారు 1,600 వాటర్ ప్లాంట్లు నిర్వహిస్తున్నట్లు కేదం లింగమూర్తి తెలిపారు. అవసరమైన గ్రామాల్లో కొత్త ప్లాంట్ల ఏర్పాటుకు పరిశీలన చేస్తున్నట్లు చెప్పారు.హస్నాబాద్‌లో బాలవికాస ఆధ్వర్యంలో వాటర్ ప్లాంట్ నడుస్తుందని, త్వరలో మరో రెండు ప్లాంట్లను ప్రారంభించనున్నట్లు వెల్లడించారు.

# ప్రభుత్వ, ప్రైవేట్ హాస్పిటళ్లలో ఫైర్ సేఫ్టీపై మంత్రి దామోదర్ రాజనర్సింహ సమీక్ష

**- అన్ని హెల్త్ ఫెసిలిటీస్‌లో ఫైర్ సేఫ్టీ ఆడిట్‌పై అధికారులతో చర్చ**

**- హాస్పిటళ్లలో ఫైర్ సేఫ్టీ ప్రమాణాల అమలు, లోపాల గుర్తింపు, సరిదిద్దే చర్యలపై సమీక్ష**



ప్రజాదివాస్

ప్రభుత్వ హాస్పిటళ్లలో ఫైర్ సేఫ్టీకి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని, ఫైర్ సేఫ్టీ ఆడిటింగ్ కూడా రెగ్యులర్‌గా చేపిస్తున్నామని మంత్రికి వివరించిన ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులు ఇప్పటికే నిర్వహించిన ఫైర్ ఆడిట్లలో గుర్తించిన అంశాలు, తీసుకున్న చర్యలపై సమీక్షిస్తున్న మంత్రి ఫైర్ సేఫ్టీ లోపాలు ఉన్న చోట తక్షణమే అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశాలు సెక్రటేరియట్‌లో జరుగుతున్న ఈ సమావేశంలో పాల్గొన్న స్పెషల్ సీఎస్ నవీన్ మిట్టల్, ప్రిన్సిపల్ సెక్రటరీ క్రిస్టినా జడ్ చొంగ్తు, ఫైర్ సేఫ్టీ డిపార్ట్‌మెంట్ డీజీ విక్రమ్ సింగ్ మాన్, హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ కమిషనర్ డాక్టర్ సంగీత సత్యనారాయణ, హెల్త్, ఎనర్జీ, ఆర్ అండ్ బీ, తదితర శాఖల ఉన్నతాధికారులు

# రెడ్ క్రాస్ మేనేజింగ్ కమిటీ సభ్యుడిగా ముల్క ప్రసాద్ నామినేషన్ దాఖలు




ప్రజాదివాస్

వరంగల్ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, వరంగల్ జిల్లా శాఖ మేనేజింగ్ కమిటీ సభ్యుడిగా పోటీ చేస్తున్న ముల్క ప్రసాద్ గురువారం వరంగల్ జిల్లా పరిషత్ కార్యాలయంలోని జడ్పీ హాల్‌లో ఎన్నికల రిటర్నింగ్ అధికారికి తన నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు.ఈ సందర్భంగా ముల్క ప్రసాద్ మాట్లాడుతూ, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ద్వారా ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు, రక్తదానం, ఆరోగ్య సేవలు, విపత్తుల సమయంలో సహాయ కార్యక్రమాలు, సామాజిక సేవలను మరింత విస్తృతం చేయడానికి కృషి చేస్తామని తెలిపారు.అలాగే, రెడ్ క్రాస్ సేవా కార్యక్రమాలను మరింత బలోపేతం చేసేందుకు తమ ప్యానల్ సభ్యులతో కలిసి పనిచేస్తామని పేర్కొన్నారు.రెడ్ క్రాస్ సభ్యులు తమ ప్యానల్ సభ్యులకు ఓటు వేసి, అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ముల్క ప్రసాద్ మనస్ఫూర్తిగా విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ముల్క ప్రసాద్ ప్యానల్ సభ్యులు, వడిచర్ల నగేష్ ,జలిగపు రామ్ ప్రసాద్ మద్దతుదారులు మరియు పలువురు రెడ్ క్రాస్ సభ్యులు పాల్గొన్నారు.

# ఎడతెరిపి లేని వర్షాలు.. దమ్మపేట పంచాయతీ సహాయక చర్యలు

**- ఉప సర్పంచ్ ఆంగోతు శ్రీనివాసరావు**

ప్రజాదివాస్





అర్నాబ్ తుఫాన్ ప్రభావంతో ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా దమ్మపేట గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో సహాయక చర్యలు చేపట్టారు. సర్పంచ్ రమాదేవి ఆదేశాల మేరకు ఉప సర్పంచ్ ఆంగోతు శ్రీనివాసరావు గురువారం ఉదయం జేసీబీ సహాయంతో రోడ్లపై పడిన చెట్లను, కాల్వల్లో పేరుకుపోయిన చెత్త, ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించి, పూడికతీత పనులు చేపట్టారు. తొలగించిన వ్యర్థాలను ట్రాక్టర్ల ద్వారా డంపింగ్ యార్డుకు తరలించారు.ఈ సందర్భంగా ఉప సర్పంచ్ ఆంగోతు శ్రీనివాసరావు మాట్లాడుతూ.. వర్షపు నీరు నిల్వకుండా చర్యలు చేపడుతున్నామని, ప్రజల భద్రత, సౌకర్యానికి ప్రాధాన్యతనిస్తూ డ్రెయినేజీ వ్యవస్థ నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించామని తెలిపారు. గ్రామ పరిధిలో ఎక్కడైనా చెట్లు లేదా విద్యుత్ స్తంభాలు కూలిపోతే వెంటనే 9177324267, 9959133861 నంబర్లకు సమాచారం అందించాలని గ్రామ ప్రజలకు సూచించారు.

# గుంటిపెల్లి దుర్గేశ్ పోరాట స్ఫూర్తిని కొనసాగిద్దాం..

**- 7వ వర్ధంతి సందర్భంగా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి గడిపె మల్లేశ్.**

ప్రజాదివాస్

రోడ్డు వెడల్పు పేరుతో మహనీయులైన ఆనభేరి ప్రభాకర్ రావు విగ్రహాలను తొలగించిన అధికారులు తిరిగి నెలకోల్పోటంలో నిర్లక్ష్యం వహించడం సరైన పద్ధతి కాదు.. అలాగే స్వర్గీయులైన ఎంతో మంది మహనీయుల విగ్రహాలను ఏర్పాటు చేసుకోవలసిన స్థానంలో ఎక్కడో మైదానంలో కానీ క్రీడా స్థలాలలో కానీ ఏర్పాటు చేయవలసిన బొమ్మలను తీసుకువచ్చి మహనీయులను గుర్తు చేసుకునేలా ఏర్పాటు చేసుకోవాల్సిన విగ్రహాల స్థానంలో
ఆ బొమ్మలను నెల కొల్పడం దేనికి నిదర్శనమో అధికారులు చెప్పాలని తొలగించిన విగ్రహాలను వెంటనే నెల కోల్పోకపోతే గుంటుపల్లి దుర్గేశ్ పోరాట స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకొని నిరసన కార్యక్రమాలతో నిరాహార దీక్షలతో అధికారులను నిలదీసే కార్యక్రమం త్వరలోనే చేపడతామని గడిపె మల్లేశ్ అన్నారు. పేదలకు అన్యాయం జరుగుతుంది అని తెలిసిన క్షణం పేదల వెంటే ఉంటు బాధితులకు న్యాయం జరిగే వరకు అధికారులకు ఏమాత్రం భయపడకుండా ఎర్రజెండాను చేతిలో పట్టుకుని అన్యాయాల ఎదుర్కొనే గొప్ప నాయకున్ని భారత కమ్యూనిస్టు పార్టీ(సిపిఐ) కోల్పోయి 7 సంవత్సరాలు గడిచినా దుర్గేశ్ వర్ధంతి కార్యక్రమం స్థానిక అనభేరి, సింగిరెడ్డి అమరుల భవనంలో హుస్నాబాద్ మండల సిపిఐ పార్టీ పక్షాన ఘనంగా నిర్వహించి ఆయన చిత్ర పటానికి పుల మాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి హుస్నాబాద్ మాజీ వైస్ ఎంపిపి గడిపె మల్లేశ్ మాట్లాడుతూ గుంటిపెల్లి దుర్గేశ్ చేసిన పోరాటాలను గుర్తు చేసుకుంటూ ముఖ్యంగా తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తహసీల్దారు కార్యాలయం ముట్టడి,కొత్త చెరువు శిఖం భూమి కబ్జాకు గురికాకుండా చేసిన పోరాటాలు అభినందనీయమని మనం కోల్పోయిన ముఖ్య సిపిఐ నాయకులు దుర్గేశ్ ఆశయాల సాధనకు ప్రజా పోరాటాలను కొనసాగిస్తూ మన మందరం ఎర్రజెండ చేతబుని నేడు దేశంలో జరుగుతున్న



అన్యాయాలను ఎక్కడికక్కడే ఎండగట్టి నప్పుడే పేదలకు న్యాయం జరుగుతుందని అంతవరకు పోరాటాలు చేయాలని అప్పుడే అమరుల ఆశయాలు ఫలిస్తాయని దుర్గేశ్ లాంటి ప్రజా నాయకులకు ఘన మైన అని గడిపె మల్లేశ్ అన్నారు.ఈ కార్య క్రమంలో భారతజాతీయ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు గూడ పద్మ, ఎఐవైఎఫ్ జిల్లాఅధ్యక్షులు జనగాం రాజ్ కుమార్, అయిలేని మల్లారెడ్డి, మహ్మద్ అక్బర్, వంగ రాజు,అంకం శ్రీనివాస్,పెద్ది నిర్మల అంకం సాయి కుమార్ గుంటిపెల్లి దుర్గేశ్ కుటుంబ సభ్యులు, గుంటిపెల్లి అజయ్, గుంటిపెల్లి శైలేజ,
ముద్రకోల శ్యామల, ముద్రకొల రవీందర్ పాల్గొన్నారు.

# గోండి (కోయ) భాషా ప్రామాణీకరణకు కృషి చేయాలి

**- 8వ షెడ్యూల్‌లో గుర్తింపు సాధించడమే లక్ష్యం: ఎమ్మెల్యే జారె ఆదినారాయణ**

ప్రజాదివాస్

తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో 12వ జాతీయ గోండి (కోయ) భాషా ప్రామాణీకరణ వర్క్‌షాప్ కరపత్రాన్ని మంగళవారం ఆవిష్కరించారు. మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, పినపాక ఎమ్మెల్యే కోరం కనకయ్య, అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ, వర్క్‌షాప్ నిర్వాహకులు కలిసి కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారె ఆదినారాయణ మాట్లాడుతూ ప్రాచీన సంస్కృతి, విశిష్టమైన చరిత్ర కలిగిన గోండి (కోయ) భాషను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. గోండి (కోయ)



భాషకు రాజ్యాంగంలోని 8వ షెడ్యూల్‌లో గుర్తింపు సాధించడమే లక్ష్యంగా భాషా ప్రామాణీకరణ కార్యక్రమాలను నిర్వహించడం అభినందనీయమన్నారు.
భద్రాచలం ఐటీడీఏ గిరిజన భవన్‌లో అక్టోబర్ 2 నుంచి 6వ తేదీ వరకు ఐదు రోజులపాటు జాతీయ స్థాయి వర్క్‌షాప్ నిర్వహించనున్నట్లు తెలిపారు. కోయ భాష అభివృద్ధికి అవసరమైన డిక్షనరీ రూపకల్పనతో పాటు భాషా, సాంస్కృతిక విశిష్టతలను భావితరాలకు అందించేందుకు ఇటువంటి జాతీయ స్థాయి వర్క్‌షాప్‌లు ఎంతగానో దోహదపడతాయని పేర్కొన్నారు. గిరిజనుల సంస్కృతి, సంప్రదాయాలు, భాష పరిరక్షణకు ప్రజాప్రతినిధులుగా తమ వంతు సంపూర్ణ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని ఎమ్మెల్యే జారె హామీ ఇచ్చారు. గిరిజన ప్రాంతాల ప్రజాప్రతినిధులు, భాషాభిమానులు, మేధావులు, భాషా పరిశోధకులు ఐదు రోజులపాటు జరిగే ఈ జాతీయ వర్క్‌షాప్‌లో పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

# టర్నడో తాకిడికి గుర్వాయిగూడెం విలవిల

**- నేలకొరిగిన చెట్లు.. ధ్వంసమైన పంట తోటలు**

**- మామిడి, జీడి, పామాయిల్, పత్తికి భారీ నష్టం.. నష్టపరిహారం కోసం రైతుల వేడుకోలు**

ప్రజాదివాస్

ప్రకృతి ప్రకోపానికి దమ్మపేట మండలం జగ్గారం పంచాయతీ పరిధిలోని గుర్వాయిగూడెం గ్రామం విలవిలలాడింది. గురువారం అకస్మాత్తుగా వీచిన బలమైన ఈదురుగాలులు, టర్నడో ప్రభావంతో గ్రామ పరిసరాల్లోని పంట తోటలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. క్షణాల వ్యవధిలోనే తోటల్లోని చెట్లు నేలకొరగడంతో రైతులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు.ముఖ్యంగా మామిడి, జీడి, పామాయిల్ తోటలతో పాటు పత్తి పంటకు గణనీయమైన నష్టం వాటిల్లినట్లు రైతులు తెలిపారు. బలమైన గాలుల ధాటికి పలుచోట్ల చెట్లు నేలకొరగగా, మరికొన్ని చోట్ల భారీ కొమ్మలు విరిగిపడ్డాయి. పామాయిల్ చెట్లు సైతం దెబ్బతినడంతో రైతులకు తీవ్ర నష్టం వాటిల్లింది. పత్తి పంట కూడా గాలుల తీవ్రతకు దెబ్బతిన్నట్లు రైతులు పేర్కొన్నారు.కళ్లముందే కష్టార్జితం ధ్వంసం ఏళ్ల తరబడి తోటలను పెంచుకుంటూ పెట్టుబడులు పెట్టిన రైతులకు టర్నడో తీవ్ర నష్టాన్ని మిగిల్చింది. పంటలపై ఆశలు పెట్టుకున్న తరుణంలో ప్రకృతి వైపరీత్యం విరుచుకుపడటంతో రైతులు కన్నీరుమున్నీరవుతున్నారు. ఒక్కసారిగా సంభవించిన ఈ ఘటనతో తోటల్లో జరిగిన నష్టాన్ని చూసి రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.తక్షణం నష్టపరిహారం అందించాలి గుర్వాయిగూడెంలో అధికారులు తక్షణమే పర్యటించి దెబ్బతిన్న పంట తోటలను క్షేత్రస్థాయిలో పరిశీలించాలని రైతులు కోరుతున్నారు. ప్రతి తోటలో జరిగిన నష్టాన్ని





సమగ్రంగా నమోదు చేసి, ప్రభుత్వ నిబంధనల ప్రకారం పరిహారం అందించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ఆలస్యం చేయకుండా వ్యవసాయ, ఉద్యానవన శాఖల అధికారులు సంయుక్తంగా నష్టం అంచనా వేసి ప్రభుత్వానికి నివేదిక పంపాలని రైతులు కోరుతున్నారు.

# ఆర్మూర్ ఎస్ ఎస్ కె క్షత్రియ సమాజ్ శ్రీ లక్ష్మీనారాయణ మందిరంలో లడ్డు వేలం పాట

**- లడ్డు వేలం పాట 13519 రూపాయలకు దొండి ఈశ్వర్ తీసుకున్నారు**

ప్రజాదివాస్

ఆర్మూర్ శ్రీ లక్ష్మీనారాయణ మందిరంలో లడ్డూ వేలంపాట నిర్వహించారు వేలం పాటలో అధిక సంఖ్యలో వేలంపాట నిర్వహించారు ఈ వేలం పాటలు దొండి ఈశ్వర్ 13519 రూపాయలకు వేలంపాటలో తీసుకున్నారు. ఈ వేలంపాటలో ఆర్మూర్ ఎస్ ఎస్ కె సమాజ్ అధ్యక్షుడు గటడి ఆనంద్ సీనియర్ (న్యాయవాది) కార్యదర్శి డీకే రాజేష్ మరియు కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

